Estd. 1930. "Zamin Ryot", Nellore. R. No. M. 3152.

8 పేజీలు అణా: A National Kisan Weekly.

# జమీన్ రైతు

సంపుటం 13 సంచిక 20 | శుక్రవారము : నెల్లూరు : 15—5—42 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

## యుద్ధ పురాణం

## రష్యాలో జర్మని 20 లక్షలసైన్యంతో మెరపుయుద్ధం ప్రారంభించింది. నైరుతి పసిఫిక్ నౌకాయుద్ధంలో జపాను నౌకాబలాన్ని అమెరికానౌకాబలం చితుక గొట్టింది. ఇండియాలో చిటగాంగుమీద బాంబులు.

రష్యాలో కెర్చి ద్వీపకల్పంలో హిట్లరు 20 లక్షల సైన్యాన్ని, అత్యధిక విమానబలాన్ని తె 8 వాదు దూకించి యుద్ధం చేస్తున్నాడు. ఈ ద్వీపకల్పం 5 మైళ్లు పొడుగునా ఎక్కువ సైన్యాన్ని పెట్టివున్నాడు. ఇక్కడనుండి డోనెట్జ్ ప్రాంతం వరకు 250 మైళ్లు యుద్ధం సాగుతున్నది.

ఉత్తరరంగంలో ఇంకా చెప్పతగిన విజృంభణ లేమీలేవు.

ఈ కెర్చి ద్వీపకల్పాన్ని స్వాధీనపెట్టుకొని తూర్పున కాకసస్ పర్వతాల్లో నినూనెగనులను కబళించి, తర్వాత ఇరాన్, ఇరాక్, మున్నగు మధ్యప్రాచ్యాల నాక్రమించి ఇక్కడినుండి లిబియావరకు ఒకటే యుద్ధరంగంగా చేస్తాడో అని యుద్ధనిపుణులు వూహిస్తున్నారు.

రష్యాగూడా ఈప్రాంతంలో పూర్తి సన్నాహంతో నేవుండి భీషణంగా ఎదుర్కొంటున్నది. ఉత్తరరంగంలో కొంచెం రష్యాకు అపజయమూ చన కనుపడ్డా అది తాత్కాలికమైందే.

*

గతవారంలో బర్మాలో లాషియో నుండి యూనాన్ రాష్ట్రంలోకి జపాన్ సేన కొంత ముందుకు చొచ్చుకొనెను. చైనీయులు వారిని తిరుగగొట్టిరి. బర్మాలోనున్న బ్రిటిషుసేనలు ఇండియాలోకి సురక్షితంగా మరలుచున్నవి.

బర్మాగవర్నరుకూడా మంత్రులతో సహా 3 తేది ఇండియాకు చేరెను. బర్మాప్రభుత్వం ఇక్కడనుండే వ్యవహరిస్తుంది.

ఇక బర్మాలో చైనాసేనలే పోరాడవలసియుండును. జపాన్‌వారు బర్మానుండి ఇండియా మీదికివత్తురో? చైనామీదికిపోదురో?

*

ఈవారంలో నైరుతి పసిఫిక్‌లో ఆస్ట్రేలియా ప్రక్కన పగడాలసముద్రంలో అమెరికా నౌకాదళానికి, జపాన్ నౌకాదళానికి 3 రోజులు హోరాహోరి యుద్ధంజరిగి అమెరికావారు జపాను బలాన్ని చితుకగొట్టి తరిమారు. జపానువారివి అన్ని రకాల యుద్ధనావలు 18 ముంచేశారనీ, నాలుగింటిని దెబ్బగొట్టినారని తెలుస్తుంది. అమెరికావారి నష్టవివరాలు చెప్పలేదుగాని కొద్దినష్టమన్నారు. మొత్తానికి ఈయుద్ధంలో జపానువారి శక్తి కొంత కుంగిందన్నమాట.

*

మెడగాస్కర్‌కు ప్రస్తుతం బ్రిటీషువారు ఆక్రమించుకొన్నా యుద్ధానంతరం ఫ్రాన్సువారికే వదిలిపెడతామన్నారు. మెడగాస్కరును మనవారు ఆక్రమించుకోవడం, నైరుతి పసిఫిక్‌లో జపాను దెబ్బతినడంవల్ల హిందూమహాసముద్రంలో జపానుభయం ప్రస్తుతం కొంత తగ్గిందన్నమాట.

*

ఇండియాలో బంగాళారాష్ట్రపు తూర్పురేవు పట్టణమగు చిట్టగాంగుమీద జపాను విమానాలు 8,9 తేదులలో దాడిజరిపినవి. అస్సాంలో మరొక పట్టణంమీదకూడ బాంబులువేసినవి. చిట్టగాంగుకు 170 మైళ్లలోవుండే బర్మారేవుపట్టణమగు అక్యాబులో జపాన్ సైన్యం విడిసియున్నది. కావున ఈ బాంబులువేయడం, సమీపరేవులో సైన్య సమీకరణచేయడం చూస్తే ఇండియామీదకు దాడివచ్చేటట్లుంటే బంగాళారాష్ట్రమో, అస్సామో ప్రథమ నిలయంగా వుండొచ్చు. కాని అస్సాంలో మనవారి సన్నాహం బలవత్తరంగా వున్నందున భయపడనక్కరలేదు.

*

ఈ వార యుద్ధంలో నిగ్గుదేలిన్న కనుపడే విషయాలివి:—

జర్మన్ వేసవియుద్ధాన్ని రష్యాలో ప్రారంభించింది. దాని లాభనష్టాలు ఇంతలో తేలవు. జపాన్ ఫిలిప్పయిన్ యుద్ధంలో పూర్తిగా జయాన్ని పొందింది; మనదేశంలో చిటగాంగువందు కొన్ని బాంబులను రాల్చింది; బర్మాను ఇంచుమించుగా చాలాభాగాన్ని మింగింది. ఇవీ జపాను లాభాలు.

మనవారికో:- మెడగాస్కర్‌ను బ్రిటీషువారు పట్టుకున్నారు. నైరుతి పసిఫిక్‌లో అమెరికావారు జపాన్ నౌకాదళాన్ని చితకగొట్టి 18 నావల్ని ముంచి, 4 చెడగొట్టి తరిమారు.

కావున ఈవారంలో అక్షరాజ్యాల కంటే మనకే పైచెయ్యిగావుంది. వచ్చేవారంలో రష్యా యుద్ధాన్ని గూర్చిన్నీ, జపాన్ వ్యూహాల నుగూర్చిన్నీ, మనం ముఖ్యముగా గమనించవలసి వుంటుంది.

---

## యుద్ధ విశేషాలు

---

యుద్ధంప్రారంభించినతర్వాత ఇటలీవారివి 12 లక్షలటన్నుల వ్యాపారనౌకలు సముద్రగర్భంలో చల్లగా విశ్రమించాయట!

*

హిట్లరు పాలితాదేశంక్రింద నలిగిపోయ్యే చెకోస్లోవేకియాలో మందుగుండు తయారుచేసే స్కోడా ఫ్యాక్టరీ విస్తీర్ణం సు 400 ఎకరాలట. ఇందు 30 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారట. ఈ పాతాళగర్భంలోవుండే దీనిమీదకూడ బ్రిటిషువిమానాలు మూడుమార్లు బాంబులురాల్చి ఆశీర్వదించి వచ్చాయంటే మేము స్వతంత్రులమై వుంటే ఎంత గర్వపడుదుమో?

*

మధ్యధరా సముద్రగర్భంలో మాల్టా అనే దీవి గడ్డవుంది. అది మనవారికి ముఖ్యస్థానం. ప్రధాన నౌకాశ్రయంగూడా. ఈదీవిమీద ఇటలీ యుద్ధాన్ని ప్రకటించిన 10-6-40 నుండి 2 వేల పర్యాయాలు విమానదాడి హెచ్చరికలు జరిగాయనీ, ఇందులో 900 పర్యాయములైనా బాంబులు వర్షించాయనీ లెక్కలు చెపుతున్నాయి. మాల్టాదీవి యింతవరకు చెక్కుచెదరకుండా ఆరోగ్యంగావుందంటే ఆశ్చర్యమేకదా!

*

పూర్వం రాములవారి సేవకుడు లంకకు వారధి గట్టేటప్పుడు వుడుతగూడా ఇంతయినుక రాల్చి తనభక్తిని చూపిందట. ఉడతకు ఉడతాభక్తిగా.

అట్లే అమెరికాలో యుద్ధపరికరాలకు కావలసిన మైనాన్ని తేనెటీగలు ఎక్కువ ఉత్పత్తి యిస్తున్నవట. తేనెతెట్టెలలోని తేనెను మధువటికాలకు తాగిస్తే ఎక్కువమైనాన్ని ఉత్పత్తి చేస్తున్నవట.

అట్లే దక్షిణఅమెరికాలో చక్కెర కలవేప్పుడగా చక్కెరకు బదులు తేనెను ఎక్కువగా వుత్పత్తిచేసి వినియోగిస్తున్నారట. పువ్వుల పకరందం దొరకని దినాల్లో తేనెటీగలకు 10 పౌనుల చక్కెరను మేపితే 200 పౌనుల తేనెను ఉత్పత్తి చేస్తవట.

*

స్వతంత్రదేశాల్లో ఈగలుగూడా యుద్ధానికుపకరించేటప్పుడు, ఒకప్పుడు రణపరాక్రమ కోవిదులైన భారతీయులు నేడు నిర్వ్యాపారులై చేతులు ముడుచుకొని కూర్చున్నారంటే విధికృతంగాక మరేమందాము?

*

ఈసంవత్సరం అమెరికా యుద్ధవ్యయం 3,400 కోట్ల డాలర్లు. అంటే గతసంవత్సరంకంటే 14 రెట్లు జాస్తి అన్నమాట. కోట్లకొలది సంపాదించిన ఐశ్వర్యవంతులంతా ఈమొత్తాన్ని పన్నుల రూపేణా కక్కుతున్నారు. ఔను! ఒకప్పుడు ఆకలికొద్దీ పీల్చుకున్న మేఘుడే కదా తిరిగి వర్షరూపేణా కక్కేది.

*

కుక్కలను అమెరికాలో యుద్ధకార్యాల నిమిత్తం వుపయోగాలు చేస్తున్నవట.

లాస్ఏంజిల్సు పోలీసుదళంలో 25 కుక్కలకు శిక్షణ యిచ్చారట. ఇవి గస్తీదారులతో గూడా కాపలాకాచి బాగా పనిజేస్తున్నాయట.

[illegible]

బి. ఏ. చదివి ఉద్యోగానికి గతిలేక తిర్గేటువాళ్లలాగే మన దౌర్భాగ్యులకు ఇది వింతా కేదా!

*

కొరిగిడార్ జపానువాడిచేతికి కొరికేటప్పటికి అక్కడ సైనికులు మున్నగు అన్నివర్గాలవారు 15574 మంది మాత్రమే వున్నారట.

---

## కష్టజీవి—

ఎండల వానల పెంచక
వేసవి పాళముం జూడక
దినములు మాపులు యనక
కోరిజాలిం గడిపే జీవుడు

వేగమె పెంటిరి లేచును
నాగలికెడ్లను బూయును
గీతము లేవియొ పాడుచు
పొలమునకు పోయెడి జీవుడు

ఎడ్లను కొట్టుచు త్రిప్పుచు
తానొక యెద్దుగ దిరుగుచు
చెమ్మట ధారలు గట్టంగ
పంటను పొందెడి జీవుడు.

పొలమునకు తెచ్చిన పట్టెడు
అన్నమె తృప్తిగ దినుచును
ఆనందమందెడి జీవి
కష్టపడియెడి జీవుడు.

దున్నిన పొలమున గింజల జల్లుచు
జల్లినవానికి నీటిని తెందును
చేవిన మొక్కల నేర్పుగ వేర్చుచు
ధాన్యపు మొక్కల ధన్యతజేయును

పండినధాన్యము కళ్లములందున
బండ్లతో మోయును, అందుల గొన్నింటి
స్వామికి యిచ్చుచు, స్వార్థము గొనియెడి
రైతునికష్టము పెంచంగ దరమే?

మట్టిని మెక్కుచు మట్టిని గక్కుచు
కష్టముపొందును కాలము గడుపును
రాజుల గాముము రాజ్యము నింపును
తేకువ గాంచెడి దీవులకిలిని
కొంచెము ఫలితముకొరకే నేగును
కోకొక్కయుగముగ కొర్లంగజేసెడి
రైతునికష్టము సెప్పగ దరమే!

రైతులు లేనిది రాజ్యము లేదు
రైతులు లేనిది లక్ష్మియు లేదు
రైతులు లేనిది దేశము లేదు
రైతులు లేనిది జీవము లేదు

ప్రకృతివలనే బ్రతుకును
ప్రకృతి జీవుని బడసెను
ప్రకృతి పురుషుడు, రైతుని
ప్రకృతి విన్నగదరమే!

— బాలకవి.
ఆకెళ్ల సీతారామశాస్త్రి.

రాజాజీపక్ష వాదము

# పాకీస్థాన్ సూత్రాన్ని అంగీకరించైనా ముస్లిములతో రాజీపడి జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించడం అవసరం.

—ఐక్యపక్షవాది.

ఇది రాజాజీపక్షవాదము. దీనికి వ్యతిరేకవాదాన్ని వచ్చేమాటు ప్రకటిస్తాము. ప్రజలకు సమగ్రంగా తెలియాలె అంటే - రెండువాదాలు సమగ్రంగా చర్చించడం అవసరం.

—సంపాదకుడు.

రాజాజీ పాకిస్థాన్ సూత్రమును అంగీకరించె నని వాదోపవాదములు జరుగుచున్న యీసమయములో వారి వాదమును పూర్తిగా తెలిసికొనుట అవసరము. ఇది మతసంబంధమగు విషయముగా కాన్పించినను, యిది రాజకీయసమస్య. అటులనే దీనిని మనము చూడవలసియున్నది.

## క్రొత్త యేమీలేదు.

స్వయంనిర్ణయసూత్రమును అంగీకరించి ప్రబోధించి యీనాడు మహమ్మదీయులకు దానిని నిరాకరించుట తగునా? ఈనాటి హిందూదేశపు సరిహద్దులు యింగ్లీషువారిచే నిర్ణయింపబడినవి. వారు విడలినతర్వాతకూడా ఆ సరిహద్దులను మార్పరాదు. మాప్పట హిందూ మతమునకేగాక, హిందూస్థానే ముఖ్యమని తలచి, ఒక ప్రాంతములోని ప్రజల నిర్బంధించి మన కేంద్రప్రభుత్వముక్రింద యుంచుట, మనకు క్షేమమా - అవసరమా యను విషయము తేలవలయును. సమిష్టి కుటుంబము మంచిదేయైనా, వేరుపడుటకు ప్రతివానికిని అధికారమున్నది. అట్టి అధికారమును అందరు అంగీకరించుచున్నారు. ఇది కేవలము ఒక ప్రాంతములోని ప్రజలు - అన్ని మతములవారు - అధికసంఖ్యాకులుగ ఢిల్లీప్రభుత్వముక్రిందకాక, వేరే యుండెదమని నిర్ణయించిన, కాదు మీరందరు ఢిల్లీక్రింద నేయుండవలయునని నిర్బంధించినందున వచ్చు లాభమేమి?

అదిగాక, రాజాజీ చెప్పినది కాంగ్రెసు మూకీభావముగ ప్రకటించినదే. కాని క్రొత్త యేమీలేదు. క్రిప్సు పాకిస్థాన్ మూలసూత్రమును అంగీకరించి, రాజ్యాంగసూచనలు చేసినప్పుడు, దానిమీదనే నిరాకరించి కాంగ్రెసు వచ్చివేసినదా? సిక్కులుమొదటినుండియు యీప్రత్యేకత సూత్రమునకు పేచీపెట్టుకొని తేలివచ్చివేసిరి

కాంగ్రెసు రాంఘర్ కాంగ్రెసు తీర్మానములో ఈక్రిందివిధముగ ఈసమస్యనుగూర్చి నిర్ణయించింది:—

'హిందూదేశమును చీల్చుటకు, లేక జాతీయత్వమును విభజించుటకు కావింపబడు ప్రయత్నములను మేము గర్హించుచున్నాము' (మార్చి 1940 లో)

అట్టి బలమైన వుద్దేశముతోనున్న కాంగ్రెసు క్రిప్సు రాయభారము వచ్చునప్పటికి కొంత మెత్తగిలి

'దేశములోని యేప్రాంతములోని ప్రజలను వారుప్రకటించిన ఇష్టాభిప్రాయమునకు వ్యతిరేకముగ భారతసామ్రాజ్యములో చేర్చుకొనుటకు నిర్బంధించరాదను సూత్రమును మేము అంగీకరించుచున్నాము. (కాంగ్రెసు తీర్మానం 1942 ఏప్రిల్ 2, అని చెప్పుటలోగల రహస్యమేమి? మహాత్మాగాంధి ఏప్రెల్ 19 వ తేది 'హరిజన్'లో' మహమ్మదీయులలో అత్యధిక సంఖ్యాకులు మేము ప్రత్యేకజాతి, హిందువులు మేమువేరు అని తలచిన ప్రపంచములోని యేఅధికారమును వారిని మార్పలేదు. ఆసూత్రముమీదనే దేశమును వారు చీల్చదలచిన, ఆవిభజన జరిగితీరవలసినదే అని వారు ప్రకటించిరి. పరోక్షముగనో, వక్రరూపముగనో, మూకీభావముగనో అంగీకరించిన సూత్రమును స్పష్టముగా తెలియపరచి, మహమ్మదీయుల సహకారమును మనముపొంది, దేశమునకు వచ్చిన ప్రమాదమునుండి తప్పించుకొనవలయునని రాజాజీ భావము.

ఈ స్వయంనిర్ణయ సూత్రమును అంగీకరించినగాని, నేను రాజీ సంప్రదింపులకురాను అని స్పష్టంగా చెప్పుచున్న ముస్లింలీగువారితో, రాజీపడినగాని మనకు యేవిధమగు రాజకీయాభివృద్ధిగానిలేదు అనుటస్పష్టము. అట్టి లీగుసూత్రమును అంగీకరించినపుడు, నాయకులనుగాని, ప్రజలనుగాని నిష్టురులకు మార్చుకొనవలసినదికాదు అభిప్రాయము. పాకిస్థాన్ వలని అనర్థములన్నియు ప్రజలకు తెలియజెప్పవచ్చును. అప్పటికిని వారు అట్టివిభజనే మాకు కావలెనని చెప్పిన, అట్టి విభజనకు మనము సంసిద్ధులమై యుండవలయునదే రాజాజీ సూత్రము.

అట్టిస్వయంనిర్ణయసూత్రమును అంగీకరించము అని చెప్పినప్పుడు, దానివలన మనకు వచ్చు లాభమేమి? దానివలన స్వరాజ్యమురాదు సరిగదా, ఐక్యతకూడా రాదు. ఐక్యతకొరకు వాదోపవాదములు మిగిలియుండును. హిందూముస్లిములమధ్య వ్యత్యాసము అధికముకాగలదు. ఆసన్నమైన ప్రమాదమునుండి తప్పించుకొనుటకు ప్రయత్నము కూడ చేయజాలని నిస్సహాయతమాత్రము మనల నావరించియుండును.

## క్రిప్సు రాయభారము విఫలమైన దెందులకు?

ఈ రాయభారము డిఫెన్సు బ్రిటిషువారు యివ్వనందున విఫలమైనదని పలువురి భావము. కాని కాబినెట్‌లోని మెజారిటీ నిర్ణయించిన పద్ధతిని అమలులో నుంచెదనని వైస్రాయి హామీ యివ్వవలయునని కాంగ్రెసుకోరెను. అట్టి హామీ తనపార్టీకి ప్రమాదమనియు, మైనారిటీలో నుందు తనకు అపీలు అధికారము లేకుండాపోవుననియు జిన్నాగారు ఖండించగా, చెప్పినందున విఫలమైనదని ఆజాద్-క్రిప్సు ఉత్తరములవలన తెలియగలదు. అమెరికా మధ్యవర్తి లూయీజాన్సన్ గారి మధ్యవర్తిత్వమువలన వచ్చిన క్రొత్త 'డిఫెన్సు' సూత్రముకొంతవరకు కాంగ్రెసుకు అంగీకారముగనే యుండెను. నేషనల్ క్యాబినెట్ విషయము తేలియుండినయెడల యితర విషయములలో కొన్ని అభ్యంతరములుండినను సమాధానము కుదిరియుండెడిది. 20 దినములు కాంగ్రెసువారు, లీగువారు, ఢిల్లీలోయుండికూడ ఒకరినొకరు కలిసికొని రాజీపడకపోయిరని అమెరికా పరిహాసము చేయుచున్నాడు. ఈ పరిస్థితులలో జిన్నాగారితో రాజీపడి ముందుకుపోవుట రాజనీతియా, లేక తగాదాలు పెంచుకొంటూ, పరాయివారి ఆధిపత్యము చిరస్థాయి చేయుచుంచుట రాజనీతియా?

*

బ్రిటిషువారు స్వయంనిర్ణయ సూత్రాన్ని అంగీకరించారు. అవసరమైతే వివరములలోకూడ అంగీకరించగలరు. వారువీరు ఒకటై పాకిస్థానాన్ని అమలులో పెట్టిన తర్వాత మనము చేయగలిగిందేమి? చీనాలో జరిపించిన విధానాన్ని పట్టిచూస్తే, జపాన్ విజయముపొందినా, పాకిస్థానాన్ని అమలులో పెట్టెదరేమో యని అనుమానపడవలసియున్నది. బ్రిటిషువారు ఐర్లాండును చీల్చి అల్స్టరును వేరుచేసినారు. డివెలరా ఎంత పేచీపెట్టినా, యుద్ధములో సాయపడెదనని ఆకర్షించినా, అల్స్టరును మాత్రము, ఆచటి ప్రజలకు వ్యతిరేకముగ ఐర్లాండులో కలుపుటకు ఇష్టపడుటలేదు. పాలెస్టయిన్‌లో అరబ్బుల ఆగ్రహమును సరకుగొనక, యూదులకు ఒక స్వదేశమును (Home - land) ను కల్పించిరి. బర్మా విభజన, సింధూవిభజనగూడ బ్రిటిషునీతికి ప్రబల తార్కాణములు.

నాగపూరులో జరిగిన సమావేశములో లీగువారు - పాకిస్థాన్ యొక్క వివరములుగూర్చిగాని, దానిని తోడనే అమలుకు తీసుకరావలయునని గాని మేము తగాదా పెట్టము. యుద్ధానంతరం శాసనప్రణాళిక చర్చలు వచ్చినప్పుడే గాని యిప్పుడు అసలుసూత్రమును అంగీకరించిన చాలునని చెప్పిరి. అందుచే జాతీయ పత్రికలన్నియు హర్షించినవి.

అసలు రాజాజీ పాకిస్థాన్ మంచిదనిగాని, న్యాయమనిగాని చెప్పుటలేదు. పాకిస్థాన్‌ను అడుగుటకు లీగుకు-లేక మహమ్మదీయులకు అధికారం వున్నదనిమాత్రము అంగీకరించి, సమయము వచ్చినప్పుడు దానికి వ్యతిరేకముగ ప్రచారము సల్పుటకుగూడా అతనికి అధికారము గలదని వాదించుచున్నాడు. కడపటి నిర్ణేతలు ప్రజలు. వారు ప్రచారంచేస్తేతర్వాత, పాకిస్థాన్ మాకు కావలయునని అధికసంఖ్యాకులు ఓటుచేస్తే, అప్పుడు అది అమలు జరుగవచ్చును. అందుకే అనర్థములలో తక్కువ అనర్థమని దానికి పేరిడి

(1) విభజనసూత్రాన్ని అంగీకరించి, లీగుతో రాజీ చేసికొని, ప్రస్తుత కర్తవ్యమునకు వారిని చేరదీసికొని లీగు నాయకులను, లేక కడపటి అభిప్రాయమివ్వవలసిన ప్రజలను, నిష్టురులను త్రిప్పుటకు ప్రయత్నించుట.

(2) విభజన కూడదని, లీగుతో రాజీ చేసికొనక, యిప్పటి మనస్పర్థలు, వాదోపవాదములు పెంచుకొనుచు, ఐక్యత చేకూర్చుకొని యుద్ధములో గెలిచినవారు పాకిస్థానాన్ని అమలు పెట్టదలచుకున్నప్పుడు నిస్సహాయతతో చూస్తూ ఊరుకుందము.

ఇందులో మొదటిమార్గాన్ని రాజాజీ అవలంబించాలంటున్నాడు. వారి ప్రతిపాదించువారిని విమర్శించుటతో తృప్తిపడక, యిప్పుడు యేమి చేసిన దేశంలో ఐక్యత యేర్పడునో కూడ సూచించాలని మనవి.

---




ఒకసారి "వెల్ కమ్" బీడీ త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు—

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. తెలిపి ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

TRADE MARK REGISTERED
PROP. P. P. REDDY.

గాంధి రైస్ స్టోరు,

ఆత్మకూరు అగ్రహారం నెల్లూరు

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్షనిదర్శనం

ఆయిదు ప్రశ్నలువ్రాసి కవరులోయుంచి పైన సీల్లుచేసి పంపిన కేవ మహిమచే ఫలితములు వ్రాసి మీకీకవరు సహా పంపుటకు రు 1-8-0

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
కేంప్, అగ్రహారం, తుని.

విశ్వనాధనేత్రాంజనం

కంటిపొరలు, పుక్కిలు, దుర్మాంసము మొదలగు సమస్త కంటివ్యాధులను ఆపరేషన్ లేకయే అతిత్వరలో కుదుర్చును. వెల 15 గ్రా. సీ. 1-0-0. ముందుగా పంపువారికి పోస్టేజీ ఉచితము.
విశ్వనాధ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

జమీన్ రైతు పత్రిక

సంవత్సరం చందా రు 4—0—0
అర్ధ సంవత్సరానికి 2—4—0

జమీందారీ ఘోరాలు

# పండినా, ఎండినా, పైరు వేసినా, వెయ్యక పోయినా, నీళ్ళుపారినా, పారకపోయినా, య1-కి రు 30 లు చచ్చినట్టు యివ్వాలి.

గత 26 తేది చిత్తూరుజిల్లా కమ్మపల్లె రైతుమహాసభలో రాష్ట్ర రైతుసంఘాధ్యక్షునికి రావిళ్లవారిపల్లె రైతులు సమర్పించుకొన్న మిమోరాండంలోని విషయాలు.

### పుట్టుపూర్వోత్తరాలు.

మాయొక్క రావిళ్లవారిపల్లెగ్రామం కార్వేటినగరం ఎస్టేటుకు చేరినది. సదరు ఎస్టేటుఅధికారులు తిరుపతిలోయుండు తిరుమలకుమార అళసింగర వరద తాతాచార్లువారి తాకిలకు కానుకగా యిచ్చినది.

సదరుగ్రామం సుమారు 100 సంవత్సరములుగా సంవత్సరమునకు రు 300 లేక 400 రూపాయలు చేరిజా అనుమన్నది.

సుమారు యిరువదిఅయిదు సంవత్సరములక్రిందు చదువను, వ్రాయను తెలియనివారున్నూ; ప్రపంచజ్ఞానము తెలియనివారైన మాలో కొందర్ని మా పెద్దవారిని సదరు తాతాచార్లువారు మాయజేసి మాకు వాచామూలముగా కొన్ని అసలు చూపి తక్కువయిన పైరువారి తీర్వలను మార్చి ఎక్కువ రొఖిస్తుగా ఏర్పాటు చేసి క్రింది షరత్తులతో శాశ్వతముచ్చిలికా అను ఒక క్వారనయిన అగ్రిమెంటును చేయించుకొన్నారు.

### పట్టా షరత్తులు.

ఎండినా పండినా, పైరుచేసినా చేయకపోయినా, ఫలించినా ఫలించకపోయినా, కళం కానీళ్ళు పారినా పారకపోయినా, యిను భోగం పైరుచేసిన చేయకపోయిన దేయొక్క ఆక్షేపణ చెప్పక సంవత్సరం 1-కి నంజగుంట 1-కి 1-8-0 (య 1 కి రు 30 లు) వంతునను, పుంజగుంట 1-కి 0-7-0 (య 1-కి 8-12-0 చొప్పుననూ, మానావరి గుంట 1-కి 0-3-0 మొదలు 0-6-0 (3-12-0 మొదలు 7-8-0వరకు) వరకున్ను చెల్లించినట్లు యిదిగాక రోడ్డు పంచు పగయిరాలు యికను గవర్మెంటువారు వేర్పరచు యే ప్రయికేటు పన్నులుకూడా రైతులే ప్రత్యేకముగా చెల్లించవలసినదిగానున్ను,

(1) సదరుకిస్తుకు,భూముల పైనయున్న బావులు, చెట్లు, అందులోయుండగల పైర్లు మొదటవాగ్దగా యుండవలసినట్లుగాను,

(2) కళంకాల్వకుసం॥1-కి మరమ్మత్తుకు గాను జమీందారు 40రూపాయలు ఇవ్వేలాగునున్ను,

(3) జమీందారు భూములు సర్వే చేయించినా, జరీబు చేసినా రైతుల ఆక్షేపణఏమియుండకూడదు. రైతులుగా జరీబు చేయకూడదు.

(4) కాల్వ మరమ్మత్తుకేయు మట్టిని రైతుల పట్టాభూములలో పోసేయడల రైతులఆక్షేపణ ఏమిన్ని యుండకూడదు. సదరు మట్టిపోసిన జాగా నష్టమునకు ముజరాయున్ను యివ్వవలసినదని కోరరాదు.

(5) కాల్వనీళ్లు వంజ (పల్లం) భూమికి చాలనిన్ని రైతులు కపిలతోలి పండించవలసినది. నీళ్లు మిగిలినయెడల జమీందారు పుత్తరువు మీద క్రయమునకు పుంజ (మెరక) భూములకు పారించుకోవలసినది. నీళ్లు చాలకున్న కీడు కాల్వ జమీందారు త్రవ్వించి రైతులపయిన పనుకు కర్చులు వసూలు చేయులాగునున్ను షరత్తులు ముచ్చిలికాలో వ్రాయించిరి.

### రైతులకు చెప్పిన వాచా షరత్తులు.

(1) సట్టువారిగా బావులు త్రవ్వించులాగునున్ను.

(2) కళంకాలవలో (సానకాల్వలు) గొట్టములు పెట్టి నీళ్లు పుష్కలము గాసప్లయి చేయునట్లున్ను

(3) కాల్వగడ్డ పొరంబోకులు రైతుల స్వాధీనములోయుండుదానిని కాపుదారిచేసి అందులో రాగల ఆకు వగైరాలు సదరు పావల్ వంజభూములకు సప్లయి చేయులాగునను, గ్రామ అనాథశవముల దహనసంస్కారములకు సప్లయి చేయువటులనున్ను

(4) కళంకాల్వకు (సానకాల్వకు) చెరువు చేయు 1 పెద్దతేవు 2 చిన్న తేవు వీటికి వంతెనలు కట్టి కాల్వలో మట్టిని పడ నీయక కాపాడతానని.

కాలపరిస్థితినిబట్టి అతను మాసమ్మతిని అంగీకరించునట్లున్ను చెప్పి సదరు షరత్తులు యేవియున్ను సరిగా చేయక కాలము జరుపుచున్నాడు.

## ఘోరం!!

### రైతుసెరిక్కుండానే పొలం ఇజారాదారు సైకొన్నాడు!

---

చిత్తూరుజిల్లా వేమూరు గ్రామరైతు దీనాలాపం!

---

వేమూరుగ్రామ పొలంలో 60 గుంటల (య 3 లు) భూమిని రైతునైన నాకు తెలియకుండా రు 30 ల పన్ను డిక్రీకిగాను తనస్వాధీనం చేసుకున్నాడు వేమూరు గ్రామాన్ని 4 సం॥ ముందు ఇజరా చేసిన బక్కారెడ్డిగారు.

అది తెలిసి నేనుపోయి మొరపెట్టుకోవగా రు 110 లు కట్టితే నీస్వాధీనం చేస్తానన్నాడు. ఆ రోజుదిని రూపాయలు కట్టుకొని 4వ రోజు నీ స్వాధీనం చేస్తానని వాగ్దానంచేసి, ఆ 4 వ రోజున యితరులకు స్వాధీనం చేశాడు.

నా గతేమయ్యా?

—మా. చంద్రయ్య,
బ్రాహ్మణకాల్వగ్రామం.

### నేటి దుస్థితి

ఇట్లుండ యిప్పటి కాలపరిస్థితినిబట్టి రానురాను భూములు సారవంతము లేకుండుటవల్లనున్ను పైర్లు సరిగా ఫలించనందు వల్లనున్ను కాలవర్షము లేకుండుటవల్లనున్ను కిస్తులుకట్టలేక 100 కి 50 మంది రైతులు బుణపడికు రైభూములు వదిలి కూలి జీవనము చేయుచున్నారు. సదరుకిస్తును కట్టుటకు శక్తి లేనందున సు॥ తాతాచార్లువారు 1000రూప్యములింపుగలభూమిని 10 రూప్యాలకే వేలముచేయించి 1000 రూప్యాలకు విక్రయములద్వారాయున్న పట్టాలద్వారాయున్న- స్వలాభాపేక్షగల ఇతరరైతులకు యిచ్చి అసలు రైతులను నష్టముగలుగ జేయుచున్నారు. ఇప్పటికి సుమారు 10, 12సం॥లుగా ప్రక్క గవర్మెంటు గ్రామాదులలోయున్ను ఎస్టేటు ఇనాం గ్రామములలోయున్ను ఆయా గ్రామ పరిస్థితులననుసరించి కిస్తురిమీషను ఇస్తున్నారు. ఇట్లుండికూడా 10, 12 సం॥లుగా ప్రత్యేకముగాను, ఏకగ్రీవముగాను రైతులగు మేము రిమీషను యివ్వవలసినదిగా జమీందారును కోరగా వారు అదిగో యిదిగోనని కాలవారణ చేయుచు, రైతు రైతుకు విరోధము కల్పించి కోర్టుమూలమున తనకిస్తు రాబట్టుకొనుచు మమ్ములను చాలా నష్టకష్టములపాలు చేయుచున్నాడు. వాచామూలమున మాకు నమ్మకము చెప్పి తనస్వాధీనములో యుంచుకొనియుండు కాలువగడ్డ మహామూలు, వంజభూములకై మిగుల నీళ్లవలనబడిన తన స్వప్రయోజనముకై వృథ రీతిగ ఖరచు చున్నారు.

### పొరంబోకుల్లోకి పోకుండా పశువుల బిగించారు

సదరుగ్రామం విడిపశువులు ఎనుములు, గొర్రెలు, మేపుకై వుపయోగించుచుండిన కొండ కింద పొరంబోకును అతను స్వాధీనము చేసుకోవలయునని దురుద్దేశముతో పై తీవాలను దానిలో మేయనీయక కట్టుబాటు చేయుచున్నారు.

### రాయబారం

పై విషయములన్నిటిని గురించి తే16-4-42 దిన సు॥ తాతాచార్లువద్దకు మేమున్నూ, ఇంకా వుండగలయావన్మంది రైతులమున్నూ, సహజముగా పోయి ఇప్పటికాలపరిస్థితినిబట్టి శాశ్వతముచ్చిలికాను రద్దుచేసి న్యాయమైన కిస్తును విధించేయు వలసినట్లున్ను, కొన్ని ఎస్టేటుగ్రామాదుల కిస్తునుగురించియున్న ప్రక్కప్రక్క గవర్మెంటు, ఎస్టేటు, యినాం వగైరా గ్రామాదులలో 10, 12 సం॥లుగా యివ్వగల రిమీషనువిధంగా యివ్వవలసినదిగా నున్ను వాచామూలముగ ఇచ్చియుండు అంశముల పరుంబడి విషయమును, గురించియున్నా, సుమారు 3 గంటలసేపు వినయపూర్వకముగానున్ను నష్టసమ్మతిముగానున్ను, మొట్టప్రక్క ఆధారము ననుసరించియున్నూ అనుగా, యివ్వను చెప్పటకు వీలులేదు కోర్టు కోరాలా ప్రతి రైతువద్దను నా మనిషినిపంపి అందరిని రప్పించి చెప్పినపని ఇన్నిదినములలో గా అని చెప్పను సాధ్యము కాదు, యిన్ని వారములలో గా అని చెప్పను సాధ్యము కాదు. ఇన్ని నెలలని చెప్పవీలులేదు, తేదీయున్న నిర్ధారణ లేదుఅంటూ

### బెదిరింపు

సరియగు సమాధానము చెప్పక, పోలీసుడిపార్టుమెంటు, రివిన్యూడిపార్టుమెంటు నాసొవ్వన్నది అని బెదిరించుచున్నారు.

### నిరాశ

ఈ దుఃఖసముద్రమునుండి రైతులు ఎప్పటికి కోలుకొంటారో? రైతు, ప్రభుత్వం మధ్యనుండే ఈ మధ్యవర్తుల పెత్తనం యెప్పటికి పోతుందో?

### దేముడా!

ఈశ్వరా! నీవు ప్రపంచానికి సర్వాధికారివైందే నిజమైతే నీ గుడ్డిప్రభుత్వంలో యీలా జరుగుతుంటే చూస్తుంటావా? నీకు రాసీనం, నీ చేతగానితనం, చూచిచూచి నీ పేర్లలో నీ పెత్తనాన్ని, ధర్మసిద్ధాంతాన్ని, తోసివేసి ప్రజలు స్వయంకృషితోనే బాగుపడ్డారు. ఇప్పుడు ఆ 13 కోట్ల ప్రజల్లో ఒక్కరుకూడా నీ పెత్తనం ఒక్కప్పుడో, పత్తరోచేసి దణ్ణంపెట్టి దిక్కులేక పరాయి దేశాలకు పారిపొయ్యారు. కావున ఇంకా నీకు బుద్ధిరాలేదా? ఇంతటనైనా ప్రజలకు యిలా చేప్పక తిని మాకూలిపాలు మాకు గిట్టేటట్టు చేయవయ్యా దేవుడా! మహానుభావా!!

— రావిళ్లవారిపల్లె రైతులు.

---

చిత్తూరు జి॥ రై॥ సం॥ అధ్యక్షుడు

## వెంకట్రామానాయుడుగారి అరెస్టు

వీరిని 5 తేది అరెస్టుచేసి రిమాండులో వుంచిరి. చంద్రగిరి జాయింటు మేజిస్ట్రేటువద్ద 11 తేది కాళహస్తి మకాములో నాయుడుగారితరఫున జామీనుపిటీషన్ దాఖలుచేయగా, జామీను నిరాకరింపబడి కేసు విచారణకు 20 తేది చంద్రగిరి మకాములో వాయిదా వేయబడెను.

11 తేది కాళహస్తి మకాములో నాయుడుగారిని చూచుటకు పలువురు రైతునాయకులు, జిల్లా పెద్దలువచ్చిరి. నాయుడుగారిని తిరుగా తీసుకొనిపోవునప్పుడు చాలామంది స్టేషన్‌వరకు సాగనంపిరి.

—ఒక విలేఖరి.

*

నాయుడుగారి అరెస్టు జిల్లాఅంతట రైతులోకంలో అలజడి కలిగించింది. నాయుడుగారు యువకుడు, త్యాగి, జిల్లాలో రైతోద్యమమునకై ఎంతో కృషి చేశాడు.

వీరి అరెస్టుతో జిల్లాలో రైతులు నిరాశపడక ఎక్కువధైర్యముతో ఉత్సాహంతో పనిచెయ్యాలి. ఊరూరా సభలు పెట్టి నాయుడుగారిని ఎట్టిషరత్తు లేకుండా విడుదల చెయ్యాలని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలె.

కాళహస్తి 9-5-43 } సి. సుబ్బరామదాస్, తా॥ రై॥ సం॥ అధ్యక్షుడు.

---

### చందవరం బిక్ష

రామచంద్రమూర్తి! నిను నవరాత్రోత్సవాలకు ఊరంతా చాలకపా, మంగళవాద్యాలకుకూడా నిరుడు పడ్డావట ఆవ్వే!!

—శ్రీరామశర్మ.

## పెండ్లికట్నం రు 10 లు

సోమరాజుపల్లె వాస్తవ్యులు వేలుంబాక చెంచురెడ్డి గారికి, మడమనూరు దామవరపు కోదండరామిరెడ్డి గారి తనయ చి॥ సౌ॥ శ్రీనివాసమ్మనిచ్చి 6 తేదీ తిరువళ్లూరులో వివాహం జరిపిన సందర్భాన్ని పురస్కరించుకొని జమీన్ రైతుకు రు 10/- లు ప్రీతిపూర్వకంగా వివాహమిచ్చినందుల కెంతయు వందనములు.

వధూవరులకు భగవంతుడు శుభా శిస్సుల ప్రసాదించు గాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.

★

## సర్వేపల్లి పోస్టుమేన్

నిడుగుంటపాళెం చిల్లకూరు మస్తాన్ రెడ్డి గారికి చాలాకాలంగా పత్రిక చేరడంలేదట. మేము క్రమంగ పంపుతున్నాము. వీరెందుపోస్టుమేన్ గారు యేంచేస్తున్నారో? యిక నైనా పోస్టుమాస్టరు గారు విచారించి సక్రమంగా చేరేట్టు చేయవలెను.

—మేనేజరు.

# జమీన్ రైతు

## 15-5-1942

# నాయకత్వము

---

భారతదేశము క్లిష్టస్థితియం దున్నది. ఇట్టితరుణమున భారతనౌకను ఏయొడుదుడుకులులేక నిరపాయంగా ఒడ్డుకు చేర్చగల చుక్కానికావాలె.

అట్టివాడు మనదేశమున గాంధిమహాత్ము డొక్కడే గలడు. గత 20 సం॥లుగా నిద్రాణమైయున్న భారతశక్తిని మేల్కొల్పి, నిరాశాపూరితమైన జాతికి చైతన్యాన్ని గలిగించి, అనన్యమైన ధైర్యస్థైర్య, త్యాగపూరిత హృదయులజేసి లోకోత్తర చరిత్రను ప్రసాదించిన దామహాత్ముని అహింసా శంఖానినాదమే. అహింసాస్త్రము నూతనమైంది. దానిశక్తి ఆధ్యాత్మికమైనందున సామాన్యులకు గోచరం కాకపోవుటలో చిత్రమేమియు లేదు. అన్ని పక్షాలును స్వరాజ్యసంపాదనకు అహింసా సాధనమొక్కటే మార్గాంతరమని ఒప్పుకొనెదరు. రాజ్యనిర్వహణములోగూడా అహింసాయుధమే ఉత్కృష్ట సాధనమంటాడు గాంధిమహాత్ముడు. అక్కడ ఏకీభవించినవారు చాలామందిగలరు. ఆ సందర్భమున నే గాంధి మహాత్మునకును, తక్కుంగల కాంగ్రెసువాదులకును భేదమేర్పడుచున్నది.

ప్రస్తుతం జాతీయ ప్రభుత్వస్థాపన, దేశరక్షణ బాధ్యతలు మనచేతిమీదలేవు కావున అహింసాయుధంలో నీ భావికార్యక్రమం నడపాలనే తత్వానికి అందరు ఏకీభవించారు. అదే మొన్నటి అలహాబాదు తీర్మానము.

కావున ఈ తరుణమున గాంధిమహాత్ముడు తిరుగా కాంగ్రెసు నాయకత్వమును స్వీకరించి ఉద్యమాన్ని నడపబోవుచున్నాడని ధ్వనులు వినవచ్చున్నవి.

## గూడూరు తా॥ రైతుసభ

---

### 17 తేది చెన్నూరులో.

---

తిమ్మారెడ్డి, బాలిరెడ్డి, నరసింహారెడ్డి గార్లు అధ్యక్ష్యం వహిస్తారు.

---

గూడూరుతాలూకా రైతుమహాజనసభ 17 తేది గూడూరుకు 3 మైళ్లలో వుండే చెన్నూరులో జరుగును.

రాష్ట్ర రైతుసంఘాధ్యక్షులైన పి. తిమ్మారెడ్డి బి. ఎ. గారధ్యక్షులు, అఖిలభారత రైతుసంఘ కోశాధ్యక్షులును, మదనపల్లె వాస్తవ్యులునైన, ఆర్. నరసింహారెడ్డిగారు సభాప్రారంభకులు, ఆంధ్రరాష్ట్రరైతుసంఘ కార్యదర్శి వేగిరెడ్డి బాలిరెడ్డిగారు పతాకోత్సవం జరిపెదరు.

శ్రీ గోపాలురెడ్డి, వంగల్లు కోదండరామిరెడ్డి, గార్లును ఇంకా పలువురు నాయకులును సభకు రుదెంచెదరు.

1942 సం॥ ప్రాథమికసభ్యులు మాత్రం సభ్యులగుదురు. రుసుము 0-4-0 లు.

ఇంగుర్తి వాసు వెంకురెడ్డి గారు భోజనవసతులమర్చ నాయకపడిరి.

ఎల్లరు మహాసభకు విచ్చేయ ప్రార్థన!

వి. వి. సుబ్బారావు,
ఆ. సం. అధ్యక్షుడు.

---

## సోమరాజుపల్లె పెండ్లి

---

స్వర్గీయ వేలుంబాక రామలింగారెడ్డిగారి పుత్రుడు చెంచురెడ్డిగారికి, మడమనూరు దామెగుంట కోదండరామిరెడ్డిగారి పుత్రిక సౌ॥ శ్రీనివాసమ్మనిచ్చి తే 6 ది తిరువళ్లూరులో వివాహం జరిగింది.

సోమరాజుపల్లెలో 4 తేది పేదలకు సమారాధన. తే 5 ది బ్రాహ్మణులకు సంతర్పణ, బంధుమిత్రాదులకు విందు, రామమూర్తిగారి హరికథ కాలక్షేపము, 7 తేది మడమనూరులో ఉత్సవం, 8 తేది విందులు తుష్టిగా జరిగినవి.

—ఒక విలేఖరి.

---

### నెల్లూరుజిల్లా యువజనసంఘం.

యువజనసభ్యులను జూన్ 10 లోపల చేర్పించాలి. సభ్యత్వపుస్తకములు గావలసినవారు జిల్లా రైతుసంఘఆఫీసు, ట్రంకురోడ్డు, నెల్లూరు అని వ్రాసి తెప్పించుకొనవలెను.


మహాసభ జూన్ ఆఖరులో జరుగును.

—ఎ. సుందరరాజన్ (కన్వీనర్)

---

అందుకనే దేశసంపూర్తిని తెలుసుకొనుటకు శిష్యవర్గాలను నలుప్రక్కల పంపినట్లు ఊహ. మీరాబెహన్ ఆంగ్లదేశసంచారి కార్యక్రమోద్దేశముగూడా అదిగానే కనుపడుచున్నది. కావున ఈ క్లిష్టపరిస్థితియందు భారతీయులందరు భిన్నభావములను మరచి ఏకనాయకత్వము వాంఛించుట అత్యంత అవసరము. విశాలమగు ఈ భారతదేశమున అనేకభిన్నభావములుండుట సహజముకాని ఇతర సమయములందెట్లున్నను ఈసంక్లిష్ట తరుణమున చిన్నచిన్న భేదాభిప్రాయములను పెద్దవియైనను మరచి, రెండుకను గాంధీగారి నాయకత్వమున భారతదేశ విముక్తికై పాటుబడుట అత్యంతఆవసరము.

---




— విమర్శకుడు —

### గవర్నమెంటు ప్లీడరు.

టి. వి. శివరామయ్యపంతులుకు 55 సం॥ల వయస్సు కారణంగా గవర్నమెంటుప్లీడరుపని తొలగిపోయింది. ఇది మొదట్లో అనుకున్నదే కొత్తకేంగాదు.

కాంగ్రెసు బంధుత్వాన్ని కట్టిపెట్టయినా యుద్ధసహాయకేంద్రాలు మొదలైనరాజభక్తి కార్యాల్లో పాల్గొనకపోయినా, ఇస్తేనా ఆ న్యాయమూర్తి ఉపన్యాసాలు అనవసరమైనవి. పంతులకు అధికం రావుసాహెబైనా ప్రసాదిస్తే బహుశ సంతసిస్తుంది.

తిరుగా యిది ఎవర్ని వరిస్తుందా అనేదిప్రశ్న?

బి. రామస్వామయ్య, కె. వి. కృష్ణయ్య, మామిడిపూడి రామకృష్ణయ్యగార్లలో ఒకర్ని వరించవచ్చునని అనుకుంటున్నారు. కాని రామస్వామయ్య సరేనంటే మరోకరికి ఏలాపోతుంది?

* *

### పబ్లికు ప్రాసిక్యూటరు

దీని ఆయుర్దాయంగూడా సమీపించింది. కొంతకాలం కాంగ్రెసుసేవ, కొంతకాలం యుద్ధసేవజేసి, సమయానుకూలవాదియని పేరుగడించిన మాలకొండారెడ్డిగారిని కాదని మరొకర్ని ఏలా వరిస్తుంది.

యుద్ధసభలు, ఉపన్యాసాలు, పతాకసమితియందు చిత్రసేవలు అంతవాటికి ప్రమదగారే గాక, తన తమ్ముడు రిక్రూటింగ్ ఆఫీసరుగాగూడా (జీతంమీద నే లెండి!) కందుకూరు ప్రాంతంలో అత్యంత సేవజేసేటప్పుడు రెడ్డిగార్ని ఏలా కాదనడం చెప్పండి!

కాని న్యాయంగా ఆలోచిస్తేమాత్రం రెడ్డిగారికివ్వడం ఏమీ సబబుగాదు

మొదట బ్రాహ్మలకు, తర్వాత మహమ్మదీయులకు, పిమ్మట రెడ్లకు వంతువచ్చింది. ఈమాటు తిరుగా బ్రాహ్మణులకే రావాలె. యుద్ధఫండు విషయాల్లో రెడ్డిగారు సేవకేకారంటేనా పబ్లికు ప్రాసిక్యూటరుకోసం ఆసించి చేశాడా? అబ్బే! దానియందుండే శ్రద్ధాభక్తులతోనే చేశాడు. ఈ పబ్లికుప్రాసిక్యూటరుపని లేకపోయినా ఇంతకంటే తీవ్రంగాఎక్కువపనిగూడా చేయగలడు. కాంగ్రెసుమంత్రివర్గం వచ్చేదాకా ఆ కార్యక్రమం మాట్లాడినా మరోకపంతుల చేతిగూడా యుద్ధనాటకం ఆడించవచ్చుగా. క్రొత్తవారిచేత కొత్తవుపన్యాసాలిప్పించవచ్చుగా! ఏవిధంగాజూచినా తిరుగా రెడ్డిగారికే యిది అంటగట్టడం సరసమైనపనిగా కన్పించదు. ఇంతకు రెడ్డిగారు ఊటీలో ఏకోలకట్ట చేసుకొని వస్తారుగా!

బ్రాహ్మల్లో ఎవరా అన్నప్రశ్న అప్పుడే ఎందుకు?

* *

### పం॥ బోర్డులకు సూపర్వైజరు.

పంచాయతి బోర్డుల పరిపాలన చక్కగా సాగాలంటే తాలూకాకొక పర్యవేక్షకుడుండాలి, నాలుగైదు బోర్డులుచేరి గ్రామసేవకు స్థాపించుకున్నా పెట్టుకుంటే బాగుంటుంది. తాలూకా బోర్డు పర్యవేక్షణబద్ధతి చక్కగా కావలితాలూకాలో అమలులోవుంది. అట్లే నెల్లూరు తా॥ వారుగూడా ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. దీనికి జిల్లా పంచాయతీ ఆఫీసరు చేయూతనివ్వాలి.

అసలు తాలూకాసభలు, జిల్లాకాన్ఫరెన్సులు పెట్టి పంచాయతీబోర్డుల బాగోగులు చర్చించుకొని ముందుకునడిపితే బాగుండును. ఏదీ ఆసక్తి?

★

బొబ్బిలి నాటకాన్ని జూన్ 21 తేది యుగసుటిపాటివారి (రంగనాయకులపేట) సత్రోద్ధారణార్థం ప్రదర్శిస్తారట:—

డైరక్టర్ వై. వి. రావు రంగారాయుడు, స్థానం నరసింహారావు - వెంకటలక్ష్మి, పూర్ణమ్మ - మల్లమాదేవి, రంగసామి - జంగ్, ఇంకా స్థానిక ప్రముఖ నటవర్గం పాల్గొంటుందని, అంతా సినీ మాఫక్కీలో ఉండబోతుందని అంటున్నారు.

★

హరపోలీసు సూపరింటు గారు 11 తేదినుండి సెలవు నాలుగుసెలలు. కొత్త సూపరింటెండెంటు రావుసాహెబ్ జి.ఆర్. దేవరాజ అయ్యంగార్ వచ్చారు. ఆక్టింగ్ గానే వున్నాడు.

వీరు చార్జితీసుకున్న పుణ్యదినంనాడే హత్యలు తిరుగా ప్రారంభమైనవి.

★

కావలి డిప్టిక లెక్టరు మల్రాజ్ మొహియద్దీన్ సాహెబ్ గారికి పెద్దపూడిగ్రామ కాపురస్థులైన ల్యాండ్ లార్డు జీవిరెడ్డి వంశరెడ్డిగారు మరికొందరు 6 తేది టీపార్టీ చేశారు. కేవలంద్రికనోగంగా జరిగింది.

కెంక గ్రామ అధికార్లవద్దకు హరామురమ్మని కోవూరుతాలూకానారు నిరాహారాలు లేకుండా బాధించడం ఇక తగ్గిపోతుంది. పాపం! యిక కలకటేరాన్నా నిద్రలేరాడు.

★

మొలగనూరు నల్లపరెడ్డి రాఘవరెడ్డిగారిపుత్రుడున్నూ, గుండాలమ్మపాలెం కిడ్డారెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారి అల్లుడున్నూ, ఇంగ్లండులో యం. యస్. సి. చదివివచ్చిన యన్. ఆర్. రెడ్డిగారికి ఢిల్లీలో సప్లయిడిపార్టుమెంటులో రు 350 ఉద్యోగం అయింది. 15 తేది వెళ్లి 18 తేది చార్జితీసుకుంటాడు. విరాకానముద్రంలోయూనులాడినరాఘవరెడ్డికి ఈనాడుగదా ఆత్మతృప్తి.

★

తే 10 ది పాకిస్తాన్ వ్యతిరేక మహోత్సవం కొంగు ఏకటి నోటికి తెసిలించుకొన్న యువకుని డాక్టర్ గోపాలురెడ్డి, డాక్టర్ కోదండరామిరెడ్డి, డాక్టర్ తిమ్మారెడ్డి ఆనే తూర్పు నినాదాలతో, మహాజనసభతో, 5-6 మంది ఉపన్యాసాలతో జరిగింది.

★

పాటూరు పెండ్లికిపోతున్న పెండ్లివాండ్లను 9 తేది రాత్రి దోపిడికేసికేసులో దోచిపోయిన అన్నిగుడ్డలతో కొంగలవాండ్లను 11 తేది అరెస్టు చేశారు.

★

తేగూరు కేసులు:— తేగూరు సమ్మెదారులయిన కొండరిమీద కోవూరు సబ్ మేజిస్ట్రేటు పెట్టిన క్రిమినలు కేసుల్లో 22 మంది ముద్దాయిలకు సంబంధించి ఒక కేసులో ఒకరు 1 కి రు 30 జుల్మానా, చెల్లించకుంటే 60 రోజులు జైలు శిక్ష, మరొక 5 గురికిని, 17 మందికిమాత్రం ఒకరు 1 కి రు 20 జుల్మానా, చెల్లించకుంటే 40 రోజులు జైలుశిక్ష 11 తేది విధించిరి.

నెకొక కేసులో ఒక్కరు అద్దగాడికి 10 రోజులు జైలుశిక్ష, మిగతావారికి 3 మాసాలు జైలుశిక్ష విధించిరి.

# అవీ - ఇవీ

## ఏది నిజం?

జమీన్ రైతుమీద నూమారు ప్రెసిడెంటు లక్ష్మీనారాయణరెడ్డిగారు చేసిన దావాలో రెడ్డిగారి తరపున కంట్రాక్టరు కంచర్ల లక్ష్మీనరసింహులు శెట్టిగారు సాక్ష్యంచెప్పారు. క్రాసులో నీవు సూమారు యూనియన్ బోర్డుకు పెట్రోమాక్సు లైట్ల సామానులు సప్లయిచేసివుండలేదా అంటే నాకు జ్ఞాపకంలేదన్నాడు. తే 23-4-41 దిన వీరివద్ద రు 241-12-0 లకు పెట్రోమాక్సు లైట్ల స్పేరుపార్ట్సు కొన్నట్టు బోర్డులో రశీదున్నది.

ఈ రశీదుమీద జిల్లాపంచాయతీ ఆఫీసరు చేసిన ఈక్రింది ఆక్షేపణకూడ చిత్తగించండి!

తే 23-4-41 ది గల నె 18 ను ఓచరులో (రశీదు) రు 241-12-0 లకు కంచర్ల లక్ష్మీనరసింహులు శెట్టివారివద్ద పెట్రోమాక్సు లైట్ల స్పేరుపార్ట్సు కొన్నట్టువున్నది. వారివద్ద తీసిన ఈ వస్తువులన్నీకూడా చాలావరకు తే 20-4-41 దిన ఆఫీసునుండి వాడుకకు ఇచ్చినవానివలె కనపడుచున్నవి.

తే 20-4-41, 28-6-41 లమధ్య 87 నిప్పిల్సు, 13 లాందర్లకు వాడినట్లున్నూ, తే 17-4-41, 29-6-41 లమధ్య 180 వత్తులు వాడినట్లున్నూ, తే 20-4-41 దివాడు 12 డజన్ల 11-A పోలర్ స్ప్రింగులు వాడినట్లున్నూ, లెక్కప్రకారం కనబడుచుండి. క్రొత్త లైట్లకు ఇంత విరివిగా సామాన్లు ఉపయోగించడం చూస్తే అసలు కంచెర్ల లక్ష్మీనరసింహం శెట్టిగారు బిల్లులో కనబరచిన యింత సప్లయి నిజంగా చేసినారాఅని నాకు అనుమానంగా వున్నది.

కావున కంచర్ల శెట్టిగారేమో సప్లయిచేసింది నాకు జ్ఞాపకంలేదంటాడు. బోర్డులో ఏమో వీరి పేరుతో రశీదు ఇంకా బ్రతికివున్నది. జిల్లాపంచాయతీ ఆఫీసరేమో సప్లయిచేసింది అనుమానమంటాడు, ఇందులో ఏదినిజం?

## గుసగుసలు

ఆస్థికోసరం అప్పకెల్లలుకొడుకే మేనమామకు విషంపెట్టాడు. కనుక్కొనివుండగా సరిపోయె లేకుంటే ఆపరోపకారి ఏ లోకంలో వుండేవాడోనని బుచ్చిరెడ్డిపాళెం మరి దేవి వొద్దున మొన్నరాత్రి చీకట్లో బహిర్భూమికి పోతున్న యిరువురు వ్యక్తులు రహస్యంగా మాట్లాడుకుంటుండినారె. ఎక్కడిదీ రహస్య విష ప్రయోగం?

★

విక్రయించినభూమి కొలవడంలో కొంత విస్తీర్ణంతగ్గించి, లంచమిస్తే సరిజేస్తాననన్న సందర్భంలో ఆ కొలిపించుకొన్నవానికి కరణానికి వివాదము చ్చి కరణాన్ని చెప్పుతో కొట్టినాడు చూచావా అని మాచర్లవారిపాళెంమీదుగా తోటపల్లిగూడూరుకు దారిమార్గానపోతుండిన ఇద్దరు అమ్మలక్కలు గుసగుసలాడుకుండినారే ఏ కేసా నిది యీవార్త.

## నమ్మ - నమ్మకపో!

జర్మనువాడిదగ్గర 150 టన్నులపు ఫిరంగులున్నవని, అవి కాలిస్తే ఆ గుండు 750 మైళ్లదూరం పోగలదని వదంతులున్నమాట నిజమేనా?

జపానులో 50 అడుగుల బుద్ధనిగ్రహమున్నదట దాన్ని తలదన్నదానికి సింహళీయులు రు 30 వేలు ఖర్చుపెట్టి 64 అడుగుల బుద్ధవిగ్రహాన్ని నిర్మిస్తున్నారు.

ఈ అతీత బుద్ధనిగ్రహాలు నేటి హింసాదీక్షకు సాక్షులుకాలేవా?

## హత్యలు - మరణాలు

తెనాలితాలూకా అంగలకుదురులో 35 సం॥ కమ్మయువతిని, విశ్వబ్రాహ్మణ యువకుడు గత 30 తేది 32 కత్తిపోట్లతో హత్యగావించెనట.

●

మద్రాసు సాల్టుకొట్టారులో 60 ఏండ్ల కూలివాడొకడు రెండు కాళీవాగన్లమధ్య నలిగిపోయెనట.

●

7 తేది ఎగ్మూరువద్ద రైలుక్రిందబడి ఒకరు మరణించిరట.

●

నెల్లూరు బొట్టా కృష్ణమ్మఅల్లుడు 11 తేది కావోలు నెల్లూరు - కొండాయపాళెం మధ్య బావిలోబడి చనిపోయినాడట. యితనికి ఉన్మాదమట.

## ఏరినపువ్వులు

అమెరికాలో యీవఖ్య ఎలెక్షనులో యీ క్రిందిపార్టీల ఫలితాలు వచ్చాయట.

| | |
|---|---|
| రిపబ్లికన్సు | 2 కోట్ల 20 లక్షలు. |
| డెమాక్రాట్సు | 2 కోట్ల 8 లక్షలు |
| సోషలిస్టులు | 80 లక్షలు. |
| ఇతరపార్టీలు | 6 లక్షలు. |

1937 ఎలెక్షన్‌కంటే ఈఏడు రిపబ్లికన్లు 30 లక్షలు, డెమాక్రాట్సు 20 లక్షలు పెరిగారట. చూచారా, ప్రపంచమార్పు ఎట్లావున్నదో!!

❖

బొంబాయికి బియ్యంచాలవని 30 వేల బస్తాల బియ్యం కొంటున్నారు. వెనుక చాలాభాగం బర్మానుండి తెప్పించేవారు. ఏమైనా బియ్యం చాలవేమో బియ్యానికిబదులు ఇతర ఆహారపదార్థాలు వాడమని ప్రభుత్వసలహా.

### ప్రజారక్షణ సైన్యసభలు.

సివిల్ లిబర్టీస్ యూనియన్ ప్రెసిడెంటు 16 నుండి 18 తేదివరకు నెల్లూరుతాలూకా తూర్పున 14 గ్రామాల్లో తిరిగి ఉపన్యసిస్తానని రైతుల్నంతా రమ్మంటున్నాడు.

## కడపటి వార్తలు

నెహ్రూ, ఆజాద్, గారలు మద్రాసుకు వస్తున్నారు. రాజాజీప్రచారం ఒకప్రక్క, నెహ్రూ, ఆజాద్ గారి ప్రచారం మరొకప్రక్క మజాగా వుంటుంది.

★

కెర్చివద్ద రష్యాజర్మనీయుద్ధం అతిఘోరంగా పట్టుదలగా వుందట రష్యనులు జర్మను మొదటి బారుసైన్యాన్ని చెల్లాచెదరు చేసి రెండో బారు నిరాటికి పోతూన్నారు. జర్మనులు వెనుకకు తగ్గుతున్నారు. కాని జర్మన్ సైన్యం ప్రవాహంవలె కల్పుతుంటూవుందట.

## నెల్లూరు గలాటాలు

(8-వ పేజీ కొరవ)

### 15—5—42

ఈదినం ఉదయం మూడు 3 గంటలప్పుడు కామాటివీధి గన్నవాపు సుబ్బయ్య అనే రిజర్వుహెడ్ కానిస్టేబిల్ పవర్‌హౌస్ మీదుగా బారక్సు మార్కెటుకు పోయివస్తుంటే డైక్సుకొట్టుమేదరిండ్లకు ఉత్తరంగా కట్టెలదొడ్డి అవతల ఒక ముస్లింయువకుడు పొడవలోగా 65 యేండ్ల ఆ ముసలోడు తిరుక్కొని ముఖంమీద ఘూపాయిస్తే ఆ ముస్లిం క్రిందపడ్డాడట. తర్వాత ముసలోడు పైకెక్కాడు. ఈ గందరగోళంలో ముసలోడి చేతి కూరబుట్ట, ముస్లించేతి బిరువా క్రింద ఒకవోలుగా పడిపోయాయి. యింతలో మరియిద్దరు మహమ్మదీయులు వచ్చి ముసలోడినిపైకి లాగేసినారు. ముగ్గురు ముస్లింలు పారిపోయారు. సుబ్బయ్య తన బుట్టనూ, ముస్లిం చేతినుండి పడిపోయిన కత్తినీ తీసుకొని వంట్రిగానే పవరుహౌసువద్దకువచ్చి అక్కడున్న పోలీసులకు సంగతి చెప్పాడు. వివరం పోలీసుస్టేషనుకు తెలిపారు. మొదటిదెబ్బలో సుబ్బయ్యకు వీపున కత్తిదెబ్బ కొద్దిగాతగిలింది. సుబ్బయ్య పవరుహౌసువద్దకు వచ్చిందాకా రోడ్డున ఎదురొకన్న ముగ్గురు మహమ్మదీయులుతప్ప మరెవ్వరూకనిపించలేదట. యెదురొకన్న మస్లిములు గుర్తుతెల్సుగాని, పేర్లు తెలియదంటాడు సుబ్బయ్య.

ఈదినం ఉదయం ములుమూడినుండి నెల్లూరు వచ్చే వజీరియాబస్సులో జన్నవాడ సమీపంలో రాంపువద్ద హిందువులు ఆబస్సులో ఎక్కుతుంటె ముస్లిములబస్సులో ఎక్కొద్దుఅని అక్కడివారు మందలించినట్లు, వారు వారి మాటలువినక ఎక్కినట్టు- తర్వాత అక్కడివాళ్లు బస్సుమీద రాళ్లురువ్వినట్లు తెలుస్తుంది. రాళ్లదెబ్బలుతిన్న గోవిందుపిళ్లె అను ఒక మద్రాసీ పెద్దాసుపత్రికివచ్చి డ్రస్ చేయించుక పోయాడు.

## సూళూరుపేట

### రైలు ప్రమాదం

13 తేది రాత్రి పేసింజరు వచ్చేటైముకు యిళాంపూరువద్ద రైలుగేటు తీసివున్న కారణాన దానిగుండా ఒకయెద్దుబండి పోతుండింది. ప్యాసింజరు యింతలో వచ్చేసింది. బండి రైలుక్రింద బడ్డది. బండిలో ఒకబండి ఇద్దరు మనుష్యులు వుండిరి. బండి ముక్కలు ముక్కలై పోయింది.

ఒకమనిషి ఒకయెద్దు ఆ ప్పుడే చచ్చినవి. చనిపోయిన మనిషిని, గాయాలుతగిలిన రెండో మనిషిని సూళ్లూరుపేట స్టేషనుకు తీసుకవచ్చారు.

★

తే 13 ది సూళ్లూరుపేట కల్లుఅంగడివద్ద ఒక మాలియాలియును, ఒకసాహెబున్ను తిప్పుతాగి ఒకరినొకరు కత్తులతో పొడుచుకొన్నారు. ఇరువురికి గాయాలు తగిలినవి.

★

శ్రీ కాలఅంజనేయులువారి తిరునాళ్ల వుత్సవాలు యీనెల 9 తేదినుండి 19 తేది వరకు జరుగును.

## నెల్లూరు ధరలు

| | | |
|---|---|---|
| నవరబంగారం | నవరెత్తు 1-7 | 30-8-0 |
| వెండి | తులం 1-8 | 0-13-0 |
| మొలగొలుకులు పాతవి | పుట్టి 1-8 | 83-0-0 |
| ,, కొత్తవి | ,, | 78-0-0 |


### డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి

శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

**ఆరోగ్యసుధ**

సమస్త శిశు సహాయవ్యాధులకు 60 మా. 4-0-0

**స్త్రీ సుధ**

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

**ఆనందసుధ**

బలహీనత, సమస్త వ్యాధులకు 8 ఔ॥ 2-8-0

**ప్రదరామృతము**

స్త్రీల శ్వేతరక్తప్రదరములకు 60 మా॥ 4-0-0

**ప్రమేహ సుధ**

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

**రక్తసుధ**

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

**దివ్యసుధ**

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

**సర్వసుధ**

ముష్టిమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకనూ కాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేటలాగు ఉచితం.




### డాక్టర్ సి. ఎ. కె. చార్య

### పల్లు స్పెషలిష్టు

బృందావనం,

నెల్లూరు.



ఆంధ్రదేశమునందు నాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యములను నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0

టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుండును.

### పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!

ఎంత తీవ్రంగా ఉండినా సరే!

కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!

ఈమందు వాడిన అమోఘంగా పనిచేయును. ... రోగులు వెంటనే ... ఉపయోగించి ఈక్వార్టర్ నుండి ... 

... 5-0-0

డాక్టరు టోమ్మా గేశవులు,

(పక్షవాత స్పెషలిస్టు) ... నెల్లూరు.

నాముధాన్యం పద్ధతి

# హెచ్చువడ్డీకంటే, నాముధాన్యంపద్ధతి రైతులను పీల్చి పిప్పిజేస్తుంది.

—కృష్ణాపర్తుల శ్రీరామశర్మ.

మద్రాసు కాంగ్రెసు (నూరి) మంత్రివర్గము నాటా రైతులను ముఖ్యంగా బాధిస్తూండే చిక్కుల్లో మొదటిది "ఋణాలబాధ" అనీ, దాన్నినివారించడానికొక చట్టాన్ని చేశారు. కాని అంతటితో అది తీరలేదు. వారు వారుచేసినచట్టం కేవలం నగదువ్యాపారానికిమాత్రమే వర్తిస్తుంది. నగదువ్యాపారాన్నిమించి రేలాతో కాకూడా మించె వ్యాపారం మరోటుంది. అదే "నాగుధాన్యపు వ్యాపారం" (నాగుధాన్యాన్నే కొన్నిచోట్ల నాముధాన్యమంటారు)

"నాగు" అంటే ధాన్యమును అప్పుగా తీసుకున్నవారు తిరిగీ దానిని 'వడ్డీ' గా ఇచ్చు ధాన్యముకు 'నాగు' లేక 'నాము' అని అంటారు. ఈ పద్ధతి గుంటూరుజిల్లాలో వినుకొండ, నర్సారావుపేట, పల్నాడు తాలూకాల్లోను, నెల్లూరుజిల్లాలోను కర్నూలుజిల్లాలో కంభం, మార్కాపురం తాలూకాల్లోనువున్నట్లు తోస్తుంది. ఇంకాఎక్కడెక్కడుందో నాకు సమగ్రంగా తెలియదు. సాధారణంగా వడ్డీవ్యాపారానికంటే ఈనాగుధాన్యపు వ్యాపారం ఎన్నోరెట్లు రుణస్తుల్ని మాడ్చేస్తుందనడం లో సందేహంలేదు. నగదును అప్పుగా తీసుకున్నవారు నెలకు రు 100 లకు రు 2 లు వడ్డీచొప్పునయిచ్చినప్పటికీ, కిమిటేషన్ వచ్చేవరకు రు 100 రు 72 లు మాత్రమే వడ్డీఅవుతుంది. అక్కడికి ఇదే నిలువుదోపిడి విధానమనిసించుకుంటుంది.

ఇక నాగుధాన్యపు పద్ధతిచూస్తే ఇంతకంటే మించిపోతుంది. సాధారణంగా యీప్రాంతాల్లో ధాన్యంనాక్కు యిచ్చేవాళ్లు పుట్టికి 2½ తూ॥ మొదలు 5 తూ॥ వరకూ వసూలుచేస్తుంటారు. అంటే రూపాయకు రెండణాలు మొదలు నాల్గణాల వరకు వడ్డీగిట్టుబాటన్నమాట. రూపాయకు రెండణాలవంతు నాగు, మోతుబరీ రైతులదగ్గరా తోటిసాహుకార్ల దగ్గరా పుచ్చుకుంటారు. సాహుకార్ల దగ్గర 3, 4, అణాలవంతు కంటే తక్కువతీసుకోరు. సంవత్సరంలో పంటకళ్లాల లోపుగా యే మాసంలో ధాన్యంతీసుకున్నా సంవత్సరం మొత్తానికి పూర్తినాగుఇచ్చితీరాల్సిందే. ఈ రీతిగా నాల్గణాలవంతు నాగు వసూలుచేయడమే విపరీతంగావుంటే దాన్నిగూడా మాడేండ్లలోగా తూరి కారు నాగుకట్టక, యేయేటి కాయేడు. నాగుకుగూడా నాగుకట్టి 3 యేండ్లకు నాగును అసలుగ చేస్తారు. అంటే 1940 సం॥రం పొడుగునా రు 100 ల క్రయంగల ధాన్యాన్ని అప్పుగా తీసుకుంటే సంవత్సరం ఆఖరుకు రు 100 లకు, రు 25 ల క్రయంగల ధాన్యం నాగు అవుతుంది. 1941 సం॥రం ఆఖరులో పైఅసలు నాగు మొత్తం రు 125 లకు నాగు రు 31-4-0 లు అవుతుంది. 1942 సం॥రం ఆఖరుకు పై సంవత్సరం అసలు నాగు మొత్తం రు 156-4-0 లకు 39-1-0 లు నాగు, ఈ మొత్తంమూడేండ్లకు రు 195-5-0 ల ధాన్యం పెట్టుబడిదారుకు చెందుతుంది. ఈ విధానంతో రైతులు పండించిన ధాన్యం నాగుకే చాలడంలేదు. ఇక అసలెంతీరుస్తారు?

పెట్టుబడిదార్లను నాగుతగ్గించే విషయంలో, కారుగా నాగు కట్టేవిషయంలో, ప్రస్తావిస్తే "మాకు గిట్టుబాటుకాదం"టారు. నగదును అప్పుగా ఇచ్చేవాళ్లు సం॥రంకు రు 100 లకు రు 6 లను వడ్డీగాతీసుకుంటే వ్యాపారం లాభసాటిగావుంటుందిగాని ధాన్యపునాగును తగ్గిస్తే గిట్టుబాటు కాదనేమాటవట్టిదనేకు కత్యాసనీయమైనమాట. ఉంది. నగదును ఇచ్చేవాళ్లు, మంచి విజ్ఞానంగల పెద్దలూ అంటిరూ నెమ్ముకుంటారు. వాళ్లదగ్గర కొద్దివడ్డీ, గొప్పవడ్డీ, ఈమాటచెపితే "నీకెవ్వరిందిగాక పైఎంతవచ్చినా లాభమే" అంటారుగనుక ఈమాటలు వాళ్లముందుచెప్పరు. నాగు వ్యాపారమా! అక్షరజ్ఞానంలేక, పల్లెటూళ్ల పడివుండి, మంచిచెడ్డలు చెప్పేవారులేక, ఆకలిమంటలతో మాడే తీసిలకు, రైతులకు మాత్రమే అవసరం. యిలాంటివాళ్లు ఎంతనాగైనా పెట్టి ఆకలిమంట తీర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. కనుక వీళ్లదగ్గర ఏమాటలుచెప్పినా చెల్లుబడే. అధవా చెల్లుబడి కాక చేసేదేముంది అవసరమూలాంటిది. నానుగేవుడు గానిదకాళ్లు పట్టుకున్నట్లు కడుపుమంట తీరడానికై కన్న కన్న ఆగచాట్లూపడాలె. చెయ్యదల్చుకుంటే ఈవిషయంలో ఎంతైనావుందికాని చేసేదెవరు? చెప్పేదెవరు? ఇదేప్రశ్న.

—

## ప్ర్యొనిటీవ్ పోలీసుపన్ను

వృత్తిపన్నుమీద మూడింతలు,
ఇంటిపన్నుమీద మప్పాతికవంతు.

—

ఈక్రింది పద్ధతుల ప్రకారం ప్ర్యొనిటీవ్ పన్ను నిర్ధారించినట్లు జిల్లామేజస్ట్రీటుగారు తెలుపుచున్నారు.

### పన్ను విధించబడినవారు

వృత్తిపన్నుమీద మూడురెట్లున్నూ, యింటిపన్నుమీద మప్పాతిక వంతునగున్నూ, (అంటే ఇంటిపన్నులో ఆస్తిపన్ను, నీటి-మురుగుకాల్వల పన్ను, పాకీపన్ను, విద్యాపన్ను, దీపాలపన్ను, రైల్వేవగైరాపన్నులు చేరియున్నవి. ఇందులో మొదటి ఆస్తిపన్ను ఒక్కదానిమీదమాత్రమే మప్పాతికవంతు) పన్ను విధించబడినది.

తే 30-9-41 దితో అంత్యమయ్యే అర్ధసంవత్సరం వృత్తిపన్ను, ఇంటిపన్ను లెక్కప్రకారం సంవత్సరపు ప్ర్యొనిటీవ్ పన్ను ఒక్కవాయిదాగా కట్టాలి.

### పన్నునుండి మినహాయింప బడినవారు

గవర్నమెంటు నౌకర్లు - స్థానికసంస్థల్లో పనిచేసే ప్రభుత్వోద్యోగులుగూడా పబ్లిక్‌ప్రాసిక్యూటరు, గవర్నమెంటుప్లీడరు, క్రైస్తవులు, రైల్వే కంపెనీ ఖాతాయుద్యోగులు, నెల్లూరు ఎలెక్ట్రిక్ కంపెనీప్రొప్రయిటర్లు - దాని ఖాతాయుద్యోగులు, తే 30-9-41 దితో అంత్యమయ్యే అర్ధసంవత్సరానికి వృత్తిపన్నుగాని, ఇంటిపన్నుగాని విధించబడి ఆతిర్వాగ యిక్కడ లేకుండావుండి పైరెండు పన్నులను బద్ధులుకాకుండావుండి మినహాయింపుకు ప్రాతికొనివుంటే అట్టివారును, సాయుధ సేనలో చేరినవారి కుటుంబీకులు, ఈపన్నునుండి మినహాయింపబడిరి.

—

### ఈపద్ధతి చాలా అక్రమంగావుంది.

ప్ర్యొనిటీవుటాక్సు అనుకున్నట్టే నెత్తిపైకి వచ్చింది. న్యాయమైతే ఎవరివల్ల ఈతిగా దా వచ్చిందో వారివల్ల మాత్రమే యిది వసూలుచేయబడాలె. అట్లా వసూలుచేస్తే మరొకమాటు అట్టివారివల్లతగాదా రాదు.

లేదా అన్నివర్గాలవల్ల వసూలు చెయ్యాలె. అటుచేయక ఇటుచేయక కొందరికి మాత్రం మినహాయించి కొందరినెత్తినమాత్రం రుద్దడం సబబుగా లేదు.

•

కొట్లాటకు వచ్చేవారంతా చాలాభాగం ఆస్తిపాస్తులులేనివారె. కావున వారుమాత్రం ఈపన్నునుండి తప్పించుకోవడం, వీటితో సంబంధాలులేని ఆస్తిపరులుమాత్రం ఊర్లలో లేక పరాయిదేశంలో వుండిపోయినాసరే అట్టివారుగూడా వచ్చినట్లు ఈ అపరాధపుపన్ను చెల్లించడం చాలా ఘోరంగావుంది.

యిప్పటికుండే యింటిపన్నే చెల్లించుకోలేక మూలుగుతుంటే దానికితోడు రూపాయకు రు 0-12-0 లు ఈ అపరాధపన్ను విధించడం చాలా ఘోరంగావుంది. తే 30-9-41 తో అంత్యమైన అర్ధసంవత్సరంలో ఏర్పరచిన లెక్కప్రకారము కట్టమన్నారు. చాలామందికి బాడుగల యిండ్లున్నవి. బాడుగలున్నవారు అప్పటికప్పుడే లేచిపోయి వుంటారు. ఈ మొత్తాలు యిండ్ల స్వంతదారులే కట్టాలే. ముందుగా తెలపనందున గడచిన దినాల్లో బాడుగలమీద హెచ్చింపకే అవకాశంగూడా పోయింది. బాడుగ ఖరారునామాలు వ్రాసుకొన్నవారు మునిసిపల్ టాక్సులు వగైరాలు స్వంతదారులే భరించాలె అని వ్రాసుకొని యుంటారుగాన అట్టి సందర్భాల్లోగూడా స్వంతదారులే యీభారాన్ని నెత్తిపైనుకోవాలె. కావున పన్నునుండి మినహాయించబడిన వారిలిస్టులో ఇల్లువాకిలి లేనివారు, వెయ్యిసంవత్సరాల నుంచిగూడా బాడుగయిండ్లల్లో ఉన్నవారుగూడ మినహాయింపు చేయబడ్డారు.

•

మినహాయింపబడిన వారిలలో క్రైస్తవులు న్నారు. ఈ గలాటాల్లో కొందరు క్రైస్తవులు సంబంధించింది కావున వారిని మినహాయించడం ఏమిటి? రైల్వేకంపెనీ ఉద్యోగులు, ఎలెక్ట్రిక్ కంపెనీ ఉద్యోగులను మినహాయించినపుడు మునిసిపల్ ఉద్యోగులు, జిల్లాబోర్డు ఉద్యోగులు, కోఆపరేటివ్ బ్యాంకి, అర్బన్ బ్యాంకి ఉద్యోగులు, కాలేజి, హైస్కూల్ల ఉద్యోగులు, వకీళ్లు, మున్నగువారిని గూడా మినహాయించవద్దా? గవర్నమెంటు ప్లీడరని శివరామయ్యగారిని మినహాయించి, మాలకొండయ్యగారికి అపరాధం విధిస్తే ఏమి సబబుగావుంటుంది. ఈయిద్దరూ ఈ వ్యవహారాలకు వచ్చేవారుకారుగదా? ఈగలాటా సంబంధమైన ఖూనీకేసులో ముద్దయిగావున్న రైల్వేనౌకరుకే ఈపన్ను మినహాయించి ఏ తాకుడు లేనిజిల్లాబోర్డు సెక్రటరీవంటివారికి ఈపన్ను విధించడం న్యాయంగా వుంటుందా? మధ్యాపస్థానికో, సద్యాపస్థానికో తలకాయమూర్తివ మిషన్ హైస్కూలు ప్రిన్సిపాలు అంతటివారిని మినహాయించి, ఏ సంబంధంగూడాలేని వి.ఆర్. కాలేజి ప్రిన్సిపాలునంటివారి నెత్తినమాత్రం ఈ పన్ను పెయ్యడం న్యాయమేనా?

•

ఈగలాటా భయంతో కొన్నివందలమంది గతి 9 మాసాలుగా తమయిండ్లు వదిలి వనవాసాలు చేస్తున్నారు. అట్టి వారు అసలుపన్నులనుండే మినహాయింప బడాలనివుండగా తమాయికులగు అట్టివారు మినహాయింపుకు ప్రాప్తులుకాక వారి పై పెద్ద ఈయపరాధపు పన్నుగూడా చెల్లించమనడం ఎంతఘోరంగా వుంటుందో చూడండి!

•

కావున ఈ యపరాధపుపన్ను ఏ ప్రిన్సిపుల్ మీదగాని, ఏ న్యాయంమీదగాని ఆధారపడి విధింపబడలేదు.

కాబట్టి పౌరులెల్లరు వెంటనే సమావేశమై ఈ విషయంలో జరిగిన అక్రమాన్నిగూర్చి చర్చించి తమ నిర్ణయాన్ని చేయుదురుగాక.

—




డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు రిపేరులు అన్ని మావద్ద కొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

నమ్మకమైన

నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, క్రొత్తరకాలు.

వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

★

గుండాల వెంకట

సుబ్బారెడ్డి & సన్సు

చిన్నబజారు :: నెల్లూరు.

(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స: కేటలాగు ఉచితం

బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు

జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, రుద్రవాతం, నమ్ము, తిమ్మిర్లు మొ॥ త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల కౌనము మాత్రమే వాడుము. యింతకుమించినవి యితరచములో లేవు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 6-0-0

ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు

153 కాకర్లవారివీధి, నెల్లూరు.

# నిషేధ విధ్వంసనా విధానము.

—ఒక రాజకీయవాది—

ఇంగ్లీషులో దీన్ని Denial policy-Scorched earth policy అంటారు. దీన్ని తెనుగులో భూదగ్ధ విధానమంటున్నారు. కాని దీన్ని "నిషేధ - విధ్వంసనా విధానము" అనడమే బాగుంది.

యుద్ధనీతి నానాటికి మారిపోవుచున్నది. మన పురాణకథలలోని యుద్ధములకును చరిత్రాత్మకమైన యుద్ధములకును విశేషభేదము కలదు. ఈ యిరువదియవ శతాబ్దమున జరుగుచున్న యీ యుద్ధములలోను ఒకదానికిని మరియొకదానికిని యుద్ధనీతిలో మార్పులగపడుచున్నవి. సమయానుకూలముగ దినదినమునకు గడియగడియకును నూతన విధానములనుసరింపబడుచున్నవి. ఇవియన్నియుటుండ యపుడపుడు హిట్లరు తన రహస్య శస్త్రప్రయోగమునుగురించి బెదరించుచుండును. బ్రిటను మిత్రదేశములవారలీ బెదరింపులు సరకు చేయుటలేదు. నేడు ప్రపంచమునంతయు ముంచివేసిన ఈ మహాసంగ్రామము రష్యాదేశమునకు వ్యాపింపగనే ఈ "నిషేధ - విధ్వంసనా విధానము" (భూదగ్ధ విధానము) నూతన యుద్ధపద్ధతులు ప్రవేశపెట్టబడినవి. జర్మనీ రష్యామీద యుద్ధము ప్రకటింపక పూర్వము గొప్పదేశమగు ఫ్రాన్సు మొదలు చిన్నదేశము లనేకములు జర్మనీచేతియోడింపబడి జర్మనీవారి దురాక్రమణ దుష్పరిపాలనలకు గురియైనవి. ఈ అన్నిటను విరోధులయెడ సానుభూతిచూపి వారి దురుద్యోగమునందు సాయపడు క్విస్లింగ్సు అనువారుండిరి. కాని పోలెండు నందుమాత్రము జరుగక మహాభారతయుద్ధమువలె పదునెనిమిదిదినముల ఘోరయుద్ధము జరిగినది. ఈక్విస్లింగులకే 5th Column (పంచమాంగదళం) అనికూడ పేరుకలదు. రెండుదేశములమధ్య యుద్ధము పొసగినపుడు ఒకదేశములోగల పలుకుబడి గలవారిలో దేశద్రోహులను కొందరిని ఉపాయములచేతను, ఆశలు కల్పించియు, విరోధిదేశమువారు లోబరచుకొని "all is fair in war and love" అను న్యాయమునననుసరించి జయము పొందుచుండిరి. ఇట్టి దేశద్రోహులు, ఇట్టియుద్ధనీతిఅనాదినుండియుకలదు. కాని పూర్వకాలపు యుద్ధములలో యెచ్చటను నిషేధ-విధ్వంసనా విధానముల ప్రయోగమునుగురించి వినివదిలేదు.

శత్రువుల యధీనమగుచున్న దేశభాగమునగల కర్మాగారములు, నిలవచేయబడిన ఆహారపదార్థములు, నీటివసతులు, ప్రయాణ సౌకర్యములకొరకు నిర్మింపబడిన రస్తాలు, వంతెనలు, మొదలయినవి యున్నవి యున్నట్లు సిద్ధముగ శత్రుహస్తగతమయినయెడల వారి యుద్ధయంత్రము నిరాటంకముగ నడువగలదు. అట్టి సదుపాయములు విరోధికి చెందనీయకుండ చేయు యుద్ధనీతికే నిషేధ - విధ్వంసనా విధానములని పేరు. ఇప్పటియుద్ధములు మెఱపుతీగ యుద్ధములు (Lightning-wars) అని ప్రసిద్ధికెక్కియున్నవి. మెఱపుతీగ మెఱసి మాయమగునట్లు బహు స్వల్పకాలములో శత్రువులను వారు పరాజితులన్న సమయమెరుంగ ఒక్కుమ్మడి పైకొని అన్నిప్రక్కల చొరబడి దేశధ్వంసము, ప్రజానాశనముల నొనర్చెదరు. మరియు నిప్పటి యుద్ధములలో సాధారణప్రజల యిడుమలు చెప్పనలవిగానివి. విమానదాడులవలన అధిక కష్టనష్టములకు గురియగువారు సామాన్యజనము.

దేశ సంరక్షణము - శత్రు వినాశనము అను రెండును యుద్ధముల సామాన్య ఆశయములు. ఇవి నెరవేరుటకు చేయబడు ప్రయత్నములు సఫలీకృతమగుటయే పరమావధి. రష్యామీదికి జర్మనులు దాడివెడలి యిప్పటికి షుమారు ఒకసంవత్సరముగుచున్నది. "రష్యా వణగద్రొక్కుట పదివారముల పని" యని హిట్లరు ప్రగల్భములాడెను. అటు వంటిపని యిప్పటికి అయిలేదు. జర్మనుల మెఱపుతీగయుద్ధము ఇచ్చట నిష్ఫలమైనది. దీనికి కారణమేమి. జర్మనుల వశమయిన ప్రదేశములను వికలత సంరక్షించుకొను శక్తిలేక వదలిపెట్టి పోవునపుడా ప్రదేశములను శ్మశానవాటికలుగ మార్చబడినవి. ఇట్లు తగలబెట్టుపనిని చేసినవారు రష్యావారే. వారెందుకిట్లు చేసిరి. ఎట్టి యంత్రముగాని, కర్మాగారముగాని, పైరుపంటలుగాని, భూరియిండ్లుగాని జర్మనులకు చిక్కకుండుటయే వారి యభిమతము. తుదకు నీరుదోడు యంత్రము సైతము జర్మనుల చేజిక్కలేదు. ఇదియే వీరి నిషేధవిధానము - వారి విధ్వంసనా విధానము - తాత్కాలికముగ రష్యాప్రజలకు అపారనష్టములు కలిగినను వారి ప్రభుత్వమువారు స్వాతంత్ర్యము చేకూరినవెనువెంటనే ప్రజలకు సైనికముగ కలిగిన నష్టములను తొలగించు నుపాయముల చేయుదురు. ప్రజాహిత ప్రజాప్రభుత్వము అలరారు రష్యావారీ విధానమును జయప్రదముగ కొనసాగించి నందువల్లనే త్వరలోనే శత్రు విజృంభణము నరికట్టుటయేగాక జర్మనులను తరిమివేయుటకును వీలైనది. మలయాలోకూడ జపాను దాడిప్రారంభింపగనే ఈవిధానమును అమలుపెట్టిరి. బర్మాలోను అట్లేచేసిరని మనము వినుచున్నాము. కాని జపానువారు విజయపరంపరలనే పొందుచున్నారు.

జపానువారు మనదేశముమీదికికూడ దండయాత్ర చేయుదురేమోయను సందేహములు ప్రబలుచున్నవి. ప్రభుత్వమువారుకూడ అపుడపుడు ప్రకటనలద్వారా జపానువారివలన మనకు కలుగబోవు అపాయములనుగురించి హెచ్చరించుచున్నారు. భారతదేశ సంరక్షణమెట్లు జరుగవలెనను విషయము ప్రభుత్వమువారిబాధ్యత. ఒకవేళ జపానువారు మనదేశమున అడుగుపెట్టి కొంత భూభాగము నాక్రమించుకొనుస్థితి యేర్పడినయెడల నిషేధ-విధ్వంసములనెట్లు ఇచ్చట జరుగగలవు, వాటినిచ్చట అమలు పెట్టవలయునా అక్కరలేదా అను విషయములు చాల ముఖ్యము. యీ విషయమై ప్రభుత్వమువారి వైఖరి మనకు తెలియదు. అది యుద్ధరహస్యము గాబోలు. దేశాభ్యుదయకార్యమునందు ఏకైక సంస్థయనదగు కాంగ్రెసువారి యభిప్రాయముకూడ ఇదియని తెలియలేదు. కొంతమంది దేశనాయకులు అపుడపుడు తమతమ ఆత్మాభిప్రాయములను తెలుపుచున్నారు. గాంధీ-నెహూౄలమధ్య దీనివిషయమై యభిప్రాయభేదములట. ఈవిధానమేమి అసలు పనికిరాదని మహాత్ముని యూదేశము. దేశసంరక్షణమునందు నిషేధ విధ్వంసములనునవి ముఖ్యాంగములనియు, తప్పక అచరింపవలసినవనియు, కాని అట్టిద భారతదేశప్రభుత్వము భారతీయులదైనప్పుడు జరుగవలెనని నెహూౄ మతము. కాని ఎక్కువమంది మనదేశంలో ఈ విధ్వంసనా విధానము (భూదగ్ధవిధానము) కూడదనియే అభిప్రాయపడుచున్నారు.

---


నెల్లూరు హరిజనబాలికా వసతిగృహం

———

రావిసీడు గారు ఉప్పు దిబ్బల నిర్మాణ దిబ్బ
లిచ్చి నర్సారు.

అక్కవరపు రామిరెడ్డి గారు తమ గారాబు
కన్యగా అన్నంపెట్టి బడిలోనాడు

— రావూరి కేశవయ్య

నెల్లూరు

ఎలెక్ట్రిక్ కంపెనీ నోటీసు

———

ప్రొడక్ అయిల సప్లయి తగ్గిపోయింది గాన తమ్ముల ఎలెక్ట్రిసిటీ సప్లయి చేయ గలిగినంత వరకు జాగ్రత్త! అని ఒక ప్రకటనచేశారు.

సంతానం లేదని దిగులొద్దు

ఋషుల సేవచే లభించిన వంధ్యా స్త్రీలచికిత్స (1) సంతు లేకుండుట (2) గర్భములో బిడ్డ చచ్చుట (3) పుట్టి చచ్చుట (4) ఏక సంతుతో నిల్చుట యీ 4 దోషములకు దండలు, గ్రహణమూల్య బదనిక మహామంత్ర యంత్ర సిద్ధౌషధ చికిత్సలు గ్యారంటీగా చేయబడును.

వివరాలకు:

సుదర్శనచక్ర పండిత్ బాలా జీ దాస్,

బుచ్చిరెడ్డిపాళెం, (నెల్లూరుజిల్లా)

నకిలు మందులను చూచి మోసపోకుడు




అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుటయందు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్య మృత ము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.

కొనేటప్పుడు
ట్రేడు మార్కు
గమనింపుడు
జామాఆయిల్
వివిధరకముల
నొప్పులకును.బాధలకును.
అన్నిచోట్ల అమ్మబడును.
అమర్‌చెంద్.శోభాచెంద్ P.T. మదరాసు.



మునిపుంగవునిమహామహిమ.

రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డన్ పిల్సు" ఆశ్చర్యకరమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరకబలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుత ప్రభావమును స్విట్జర్లండులో ముక్కలకైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు కూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అమితసౌష్ఠవము నూటికి నూరు కట్టుదిట్టముగును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవింప మొదలిడుడు మందు సేవించుటకు ముందు మీ తూనికచూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషులిద్దరు వినియోగించుటకు యింతకంటె వేరొక్కటేదు.

30 దినాలు సీసా 5—0—0
15 దినాలు " 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.

మూలవ్యాధులు భగందరాల స్పెషలిస్టు

అన్నిరకాల మూలవ్యాధులు, భగందరాలు, ఎన్నిసంవత్సరాలనుండి ఉన్నాసరే, ఏలాటి కఠినస్థితుల్లో ఉన్నాసరే, ఆపరేషన్ లేకుండా 15 రోజులలో గ్యారంటీగా నెమ్మదిచేయబడును. నేను నెలరోజులమాత్రమే నెల్లూరులో ఉంటాను. తర్వాత నా పర్మనెంటు అడ్రసు కల్లకురిచి (దక్షిణ) చేరవలెను.

డాక్టరు ధనంజయనాయుడు,

81 తిరువేంగళంవారివీధి, పోస్టాఫీసుప్రక్క, నెల్లూరు.

# పల్లెటూళ్లు

## ముత్తుకూరు బస్

న్యాయం పూర్వం నాలుగుపాదాలమీద నడిచేదని పెద్దలంటుండగా విన్నాము. ఇప్పుడో మా జేశిరెడ్డి శేషురెడ్డిగారి ఒంటిపాదంతో నడుస్తున్నది. చూచారా!

7 తేది నాడు ముత్తుకూరుబస్‌లో ఎక్కిపోతున్న ప్రయాణీకులు స్త్రీలను, పురుషులను అందర్నీ క్రిందికిదింపి తానాక్రమించుకొని కుర్రవాడు వెళ్ళిపోయ్యాడు మన తహశీల్‌దారు. ప్రజాప్రభుత్వం వస్తుంది అనుకొనే దినాల్లోగూడా అధికార్లు ప్రజలపట్ల ఎంత నిర్లక్ష్యభావంగా వున్నారో చూడండి! ఇలావుంటే న్యాయం నాల్గుపాదాలా ఎట్లానడుస్తుందయ్యా!

—ప్రయాణీకుడు.

## గూడూరు నాటకం

వరవిక్రయం ప్రదర్శించారు. ఆడినవారూ, టిక్కెట్లుకొన్నవారూ, ఇద్దరూ పైకా సంబంధీకులే. ప్రదర్శనం వుప్పు చప్పగావుంది. ఏదో ప్రయోజన నిమిత్తం ప్రదర్శించేటప్పుడు పరాయివక్కలను వృథావ్యయ మెందుకు? అథవా పిలిపించారుపో! కంటికానందాన్నైనా ఇవ్వాలెగా! అదీ వ్యర్థమైనప్పుడు ఎందుకీశ్రమ.

డియర్ ఫ్రెండ్స్! ఆ మధుసేవలెక్కలు, ఈ వరవిక్రయం లెక్కలు, ఎంతమిగిలిందో చెప్పి, దాన్ని ఏంచెయ్యాలో నలుగురితో ఆలోచించి నిర్ణయిస్తే బాగుంటుంది. సరేనా

—మిత్రుడు.

## వరకవిపూడి రోడ్డు

విస్తారాలాడితే లాభంలేదు. మావూళ్లో ఏదైనా ఒకసభపెట్టి జిల్లాలో పెద్దలనంతాపిలిచి మాకుండే కష్టసుఖాలు చెప్పుకొని, ఇప్పటి ప్రెసిడెంటును రాబోయ్యే ప్రెసిడెంటును మంచిచేసుకొని, మట్టికపట్టకతిరిగి, కొంత డబ్బు మాచుట్టుప్రక్కల వూళ్లవారు భరిస్తామని చెప్పి, ఎంతో తతంగంచేస్తే కథ ప్రారంభం అవుతుందిగాని 'కుండలోకూడు కుండలోవుండాలె బిడ్డ ముద్దాలవుండాలె' అంటే జరుగుతుందా?

—హితాభిలాషి.

## మనుబోలు వార్షికోత్సవం.

బోర్డుస్కూలు ప్రథమ వార్షికోత్సవం తే10వ స్కూల్ ఇన్స్పెక్టరు శంకరయ్యగారి అధ్యక్షతక్రింద విజయవంతంగా, మంగళాంతంగా జరిగింది. శ్రీ వి యస్. వెంకటనారాయణ బి. ఎ బి. ఇ డి. గారు ప్రాథమికవిద్యపై, ఒక చక్కని ఉపన్యాసము నొసగిరి. అల్పాహారాది కార్యక్రమముగూడ కమ్మగా జరిగింది.

—ఒక విలేఖరి.

## పోట్లపూడి పార్టీ

ఈ గ్రామంలో పార్టీ రావలసిన అవసరం యేమీలేదు. బండగాటువద్ద ఇంటుపూరు వెంకురెడ్డిగారికి, తిరుమూరు కృష్ణారెడ్డిగారికి, యిప్పుడు వివాదం వచ్చింది. అందరిబండ్లు పోనిచ్చి నావి మాత్రం పోనివ్వనంటాడు మా దాదా! అని కృష్ణారెడ్డి అంటాడు.

యిందులో యెవరిది తప్పో, యెవరిది ఒప్పో, అట్లుంచినప్పటికి. ఇరువురికి నేను చెప్పేహితోక్తి ఏమిటంటే:-

వెంకయ్యా! నీవు లక్షాధికారివి. ఏ సంతానం లేదు. ప్రొద్దుటూరులో పోయిందికూడా. 20 సం॥లుగా గ్రామాలో కొట్లాడుకునే పార్టీలు ఏమీ లేవు. ఇప్పుడే దురు పార్టీలు పెట్టుకుంటావు. నలుగురిచేత యింతమంచి అనిపించుకొని చాటుకుంటే పోతుంది. యింకా దియాదులచే ప్రజలకొక అనుపత్రి కట్టిస్తే చుట్టుపక్కల ప్రజలంతా శాశ్వతంగా తల్లికట్టెబట్టుకొని దిన్నంబెట్టుకుంటారు. నిజంగా కృష్ణారెడ్డిని తప్పేవుండుగాక. "పెళ్లియుండియు పైరగనేయుదలేదు" అన్నాడు. నీవు పెద్దవాడవు. ఓర్చుకొన్నందువల్ల ఏమీనష్టంలేదు. స్వతహాగా నీవు శాంతమూర్తివికూడా. ఈ ముసలి వయస్సందాన ఎందుకు అనవసరశ్రమ, పెద్దపేరు. కొమ్ముకపార్టీలు చూడు! వేలకువేలు ఖర్చుపెట్టుకున్నారు. కాలమూ, ఎంత దుర్వ్యయమైపోయింది. ఇంతా చివరకు వచ్చిందేమీ లేదు. కుప్పలు, గడ్డివాములు తగులబెట్టుకునే క్రూరస్థితిలో నిల్చివుంది. కావున వెంకయ్యా! నామాటవిని పార్టీ పెరగనియ్యవద్దు.

కృష్ణారెడ్డీ! నీకొక మాట:— పార్టీలంటే తమాషా గాదు. వేలకొలది డబ్బు సున్నముగా పొయ్యాలి. దేశ విషయంగా మాయమైనా, పారమార్థికంగా మాయమైనా పార్టీలవల్ల పుణ్యమా, పురుషార్థమా? పార్టీలవల్ల కనపర్తి పాడు పెంకి ఏగతి పట్టిందో చూడు. శ్రీహరికోటలో మకుటంలేని చక్రవర్తిగావున్న రాఘవరెడ్డి ఒకమర్డరు కేసుతో దివాలతీసి వృద్ధాప్యంలో జైలుతప్పించుకొని చావుదప్పి కన్నులొట్టబోయి, బైటపడ్డాడు. యిల్లయపాశం కేసు మాయిరువురు జ్ఞప్తికి తెచ్చుకోండి. ఒకవేళ వెంకయ్యతో నీదిరబడ్డా నీవు ఓర్చుకో! పెద్దకేమీలేదు. ఇంకా మీరంతా ప్రాధేయపడి వెంకయ్యచేత ఒక అనుపత్రి స్థాపనచెయ్యించండి. అది ఉపకారసాధనంగా వుంటుంది.

కోదండరామ బాలయ్యకొక మాట! నాయనా! నీవుందేంతవరకు కొట్లాటలు, తగువులు, పార్టీలు రానివ్వద్దు.

తక్కినవిషయాలు మరొకమాటు.

—హితవాది.

# నెల్లూరు గలాటాలు

—మా విలేఖరి.

ఈ వారంలో తిరుగా అన్యాయి విజృంభించింది.

### 10—5—42

ఈదినం మధ్యాహ్నం 2.30 గం॥ ప్రాంతంలో రంగనాయకులపేటనుండి నవాబుపేటకు ఒకముస్లిం జట్కాబండి రాగా లింగబలిజవీధిలో హిందువులు ఆజట్కావానిని కొట్టి, బండి, గుఱ్ఱాన్ని ఆక్రమించేశారు. గుఱ్ఱంవారాత్రం కాల్వలో కొట్టుకొట్టివేసియుండగా పోలీసులు దాన్ని స్వంతదారుకు అప్పగించారు. బండి అదృశ్యమైంది.

ఈ సందర్భంలో ఒక వైశ్యయువకుడిమీద ఒక బ్రాహ్మణుడిమీద అనుమానమంటుంది పోలీసు.

### 11—5—42

నవలాక్‌తోట్లలో కూనా కృష్ణమ్మ మామిడితోపులో ఆ తోపును గుత్తకుతీసుకున్న వారిలో ఒక పల్లెయువతి మామిడికాయలు కోస్తుండగా ప్రక్క దస్తగిరిసాహెబ్ తోటలో కాపలాఉన్న పోలీసులు ఆ స్త్రీ పట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఒకవార్త. ఈవిషయం పోలీసులేమీ యింకా రిపోర్టు చేయలేదట. హిందూసభవారు విచారించి నిజమైతే పైఅధికార్లకు తెలిపితే బాగుంటుంది.

ఈరాత్రి నవాబుపేటగేటువద్ద కాళీకేసిన మహమ్మదీయుల పాక ఒకటి తగులబెట్టబడింది.

### 12—5—42

సంతపేట తూకపుమానిమిట్ట నివాసి మిఠాయి అమ్మకొనే గోనుపల్లి గోవిందు అనేఅతన్ని ఈదినం మధ్యాహ్నం రాడివారివీధిలో మిఠాయి అమ్ముతుండగా మహమ్మదీయులు కుడిభుజంమీద కత్తితో పొడిచారు. ప్రమాదంలేదు.

రంగనాయకులపేట గొల్లగోలప్పడు చేర్పూరు శేషయ్య తన గుర్రపుబండిని మధ్యాహ్నం ట్రంకురోడ్డులో నిలుపుకొనియుండగా ఒక మహమ్మదీయుడు హిందువుగనలేవచ్చి తమకు హిందువు బండి కావలెనని మహమ్మదీయవీధిలోకి తీసుకొనిపోయి అచ్చట మస్లిములు నరరు శేషయ్యగొంతుకు గుడ్డచేసి లోనికిలాక్కొచ్చి గొంతుపిసికబోగా అరిచి తప్పించుకొని మరుగెత్తి పంచర్‌హాముపద్దవుండే పోలీసులకుచెప్పినంతట వారువచ్చి 4 గురు మహమ్మదీయులను అరెస్టుచేసిరి. ఆగుర్రము మరుగైనది. బండి వికలాంగంతో ఆవీధిలో పడివుండెను.


## కేరళవిలాస్
## ట్రంకురోడ్డుకు మారింది.

బారకాసులో వుండిన 'కేరళవిలాస్' మిలిటరీ హోటలు ట్రంకురోడ్డులోని సౌందర్యమహల్ అనే భవనంలోకి 7—5—42 నుండి మారింది.

నెల్లూరులో బ్రాహ్మణేతరులకు అన్ని సౌకర్యాలు కూర్చే హోటలిదొక్కటే. ఇందు కాఫీ, ఫలహారాలు, భోజనము, వేన్నీళ్ల స్నానము, మిద్దెమీద ఎలెక్ట్రిక్‌పంకాలతో అమర్చిన గదులు ఉన్నవి.

తాము నెల్లూరువచ్చినప్పుడు నిశ్చయముగా మా హోటలుకు దయచేసి, మా ఆతిథ్యాన్ని స్వీకరించి, మమ్ము ప్రోత్సహించ ప్రార్థన.

విధేయుడు,

నెల్లూరు 7—5—42

వి. నారాయణ నాయర్,
ప్రొప్రయిటరు.


ఈరాత్రి బజారులో నల్లమల్లి సుబ్రహ్మణ్యంనాయుడు తాళాలుకొన్ని పగలగొట్టబడెను. ఈ సందర్భంలో మహమ్మదీయులకేడ్ ఒకతన్ని అరెస్టుచేసిరి.

ఈయుదయం నవాబుపేట సబ్‌యిన్స్పెక్టరు 10 తేది గుర్రపుబండి అదృశ్య సందర్భంలో పత్తి శ్రీరాములుశెట్టియిల్లు, ప్రక్క బ్రాహ్మణుయిల్లు సోదాచూచారట. ఏమీదొరకలేదు. పత్తి శ్రీరాములుశెట్టిగారు వారంటు చూపకుండానే తనయిల్లు సోదాచూచాడని డి. ఎ. జి. కి, మాపకరెంటుకు తంతికొట్టారట.

నవలాక్‌తోపులో మహమ్మదీయుల తాలూకూ పువ్వులతోటలున్నవి. అక్కడనుండి హిందువులు పువ్వులను కొనుక్కొనివచ్చి బజార్లో అమ్ముతారు. అట్లా పువ్వులను కొందరు హిందువులు తెస్తుండగా స్టోన్‌హౌసుపేటలో కొందరు ఆక్షేపించి అపువ్వులన్నీ పెడజల్లినారట.

ఈసాయంత్రం 6 గం॥కు రంగనాయకులపేటవద్ద ఒక మహమ్మదీయుని ముగ్గురు హిందువులు త్రాగికొట్టారట. ఈసందర్భంలో ఇద్దరుహిందువులను అరెస్టుచేశారు.

*

12 తేదిరాత్రి యిద్దలవారివీధినుండి కరణాలవీధికి వచ్చేచోట పుట్టా సుబ్బరామిరెడ్డి వగైరాయిండ్లమీద రాళ్లుపడినవి. అవి మహమ్మదీయుల ప్రాంతంనుండేవచ్చినట్లు తేల్చిరి.

### 13—5—42

ఈ ఉదయం 8.30 గం॥ ప్రాంతంలో కూరగాయల మార్కెట్టుగద్ద షేకు బాషా అనే మహమ్మదీయుణ్ణి హిందువులు కత్తిమీద పొడిచారు. చిన్నగాయం.

ఉ॥ 10.30 గం॥లప్పుడు కళామహల్‌కు ఉత్తరంగా పేమూరువారి చేతికొట్టు సమీపంలో ఎలెక్ట్రికల్ ఇంజనీయరుగా వుండి రిటైరుఅయ్యిన టి. రాఘవయ్యంగార్ అనే 60 సం॥ల బ్రాహ్మణుని కుడిభుజముమీద పొడిచారు. ప్రమాదంలేదు.

మధ్యాహ్నం 12.30 గం॥ల ప్రాంతంలో పైస్పరోడ్డుమీద నవాబుపేటవాని కొత్తగా పోలీసులో దాఖలై సెంబురు తెమ్మనుందామని పోతుండగా అరిగల శ్రీరాములు అనే యువకుణ్ణి పొడిచారు. ఈ సందర్భంలో ఒక మహమ్మదీయుణ్ణి అరెస్టుచేశారు.

నవలాకుతోపు మహమ్మదీయుల తాలూకూ పువ్వులను హిందువులు ఈదినం పోలీసు బందోబస్తుతో ట్రంకురోడ్డుకు తీసుకురాగా అవి మస్లిం నాయకొట్టేందుకు హిందూ పువ్వులనుకొంటదార్లు మాకక్కరలేదని తిరస్కరించారట.

*

గునుపాటివారివీధిలో హిందువుల ఇండ్లు నర్సితికి 8 అమ్మినారు. మరొకటి బేరం జరుగుచున్నది.

*

### 14—5—42

సంతపేట మంటపముకు ఉత్తరంగా, యీదినం రహిమత్ ఖాన్ అనే యువకుణ్ణి వీపుమీద పొడిచారు. చిన్నగాయం.

షేకు అబ్దుల్‌సత్తార్ అనే ముస్లిం చేతిలో ఖిమా వుండగా పోలీసులు అరెస్టుచేసిరి.

(కొరవ 5 వ పేజీలో)

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 163 Danduvari St, Nellore